
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 14, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 15 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## అమెరికా రూల్స్ బ్రేక్ చేసి ముందుకొచ్చిన నౌకలను పేల్చేస్తాం

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఇరాన్‌పై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధం ఏప్రిల్ 13, 2026 నుండి అమలులోకి వచ్చిన నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు.



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఇరాన్‌పై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధం ఏప్రిల్ 13, 2026 నుండి అమలులోకి వచ్చిన నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## 'అందుకే శాంతి చర్చలు విఫలం': నెతన్యాహు

- ఇస్లామాబాద్‌లో జరిగిన సుదీర్ఘ శాంతి చర్చల అనంతరం అమెరికా ప్రతినిధి బృందం అక్కడి నుంచి వెళ్లిపోయింది.



ఇస్లామాబాద్‌లో జరిగిన సుదీర్ఘ శాంతి చర్చల అనంతరం అమెరికా ప్రతినిధి బృందం అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ తరువాత అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో జరిపిన మిగతా 2లో

## మరో టెన్షన్.. నార్త్ కొరియా క్షిపణుల ప్రయోగం

- ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఉత్తర కొరియా ం మరో ప్రయోగం చేసింది.
- తమ దేశానికి చెందిన "చోయ్ హ్యోన్" అనే యుద్ధనౌక నుంచి రెండు స్ట్రాటజిక్ క్రూయిజ్ క్షిపణులు, మూడు యాంటీ-వార్‌షిప్ క్షిపణులను ప్రయోగించింది.



ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఉత్తర కొరియా మరో ప్రయోగం చేసింది. తమ

## ముస్లింలను ఓట్ల కోసం వాడుకుని వదిలేయడం మమతాకు అలవాటు



- పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ బలపడటానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే కారణమని, ముస్లింలను ఓట్ల కోసం వాడుకుని వదిలేసే (యూజ్ అండ్ త్రో) విధానాన్ని ఆమె అనుసరిస్తారని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు.
- ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
- ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి మేలు చేస్తున్నారనే విమర్శలను ఎదుర్కొంటున్న ఒవైసీ, ఆ మరక తమకు కాదని, మమతాకే అంటుతుందని స్పష్టం చేశారు.'

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ బలపడటానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే కారణమని, ముస్లింలను ఓట్ల కోసం వాడుకుని వదిలేసే (యూజ్ అండ్ త్రో) విధానాన్ని మిగతా 2లో

## ఆ నల్లికుట్లోళ్లను గోతిలో పాతి పెట్టండి

- రక్తం చిందకుండా యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తే, ఆ గొప్ప దేశాన్ని అద్భుతంగా పరిపాలించి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుపొచ్చవచ్చని నిరూపించింది డా.బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు.
- ఈ దేశానికి రెండు కళ్లలో ఒకటి మహాత్మగాంధీ అయితే మరో కన్ను డా.బిఆర్ అంబేద్కర్ అన్నారు.
- రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇవాళ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మంత్రులతో కలిసి సీఎం పూలమాల వేసి నివాళి అర్పించారు.
- విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు.
- ప్రపంచ దేశాలలోని పేరెన్నిక గల యూనివర్సిటీల్లో చదివి వచ్చిన అంబేద్కర్ ఆలోచన విధానమే ఇవాళ భారతదేశం ఆలోచన అన్నారు.

**దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు**

**అంబేద్కర్ వల్లే తెలంగాణ ఏర్పాటు**

**గత ప్రభుత్వంలో దళితులంటే ఓర్వలేదు**

**వారిని గోతిలో పెట్టే బాధ్యత మీదే**

రక్తం చిందకుండా యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తే, ఆ గొప్ప దేశాన్ని అద్భుతంగా పరిపాలించి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుపొచ్చవచ్చని నిరూపించింది డా.బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా మిగతా 2లో



## రాష్ట్రంలో రేపు కరువొస్తే కారణం రేవంత్ రెడ్డే



- తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో కరువు వస్తే, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీయే కారణమవుతారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- జగిత్యాలలోని బీఆర్ఎస్ నేత హరిచరణ్ రావు ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో అల్పాహారం చేసిన అనంతరం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు
- ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోవాలంటే తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని, కానీ ఆ దిశగా రేవంత్ ప్రభుత్వానికి చొరవ లేదని జీవన్ రెడ్డి విమర్శించారు.

తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో కరువు వస్తే, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీయే కారణమవుతారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మిగతా 2లో

## ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోదీ

**దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకం**

- డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు.
- దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.
- న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు.



డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని మిగతా 2లో

## డీలిమిటేషన్' ముప్పు ముంగిట ఉంది.. తమిళనాడుకు ద్రోహం చేస్తే ఊరుకోం



దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం..

ఉమ్మడి పోరాటానికి పిలుపు..

ప్రస్తుతం సౌత్ రాష్ట్రాల్లో డీలిమిటేషన్ పై జోరుగా ప్రచారం సాగుతోంది.

ప్రస్తుతం సౌత్ రాష్ట్రాల్లో డీలిమిటేషన్ పై జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు తమిళనాడు గుమ్మం వరకు చేరుకుందని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెను ప్రమాదమని హెచ్చరిస్తూ ఆయన మిగతా 2లో

## ప్రజా పాలన అంటే ఆర్టిజన్లపై ఎస్మా ప్రయోగించడమా?

**రేవంత్ సర్కారు దళితులకు అన్యాయం చేస్తోంది**

- సమ్మె బాట పట్టిన ఉద్యోగులపై ఎస్మా ప్రయోగిస్తామనడం ప్రభుత్వ బెదిరింపులకు నిదర్శనమని, ఆర్టిజన్లపై ఎస్మా ప్రయోగించడం ప్రజా పాలన అవుతుందా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు.
- ఆర్టిజన్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించకుంటే వారి పక్షాన బీఆర్ఎస్ ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని, ఆ తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



సమ్మె బాట పట్టిన ఉద్యోగులపై ఎస్మా ప్రయోగిస్తామనడం ప్రభుత్వ బెదిరింపులకు నిదర్శనమని, ఆర్టిజన్లపై ఎస్మా ప్రయోగించడం ప్రజా పాలన అవుతుందా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆర్టిజన్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించకుంటే మిగతా 2లో

## ఆర్టీసీ సమస్యలను పరిష్కరించుకుందాం.. సమ్మె వద్దు



- ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన నిర్ణయం కాదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.
- కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన మిగతా 2లో

## అంబేద్కర్ ను కాంగ్రెస్ రాజకీయాలకు వాడుకుంది

- కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..
- ఎక్కడ డిక్లరేషన్ ఇచ్చారో అక్కడే సభలు
- ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ సర్కారు చేసిన మోసాన్ని ఎండగడుదాం : కేటీఆర్
- ఎన్నికల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ అలవిగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.
- ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట బడుగు, బలహీన వర్గాల ప్రజలను వంచించిందని మండిపడ్డారు.
- అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి స్మృతివనంలో జరిగిన జయంతి వేడుకల్లో కేటీఆర్ పాల్గొని నివాళులు అర్పించారు.
- కాంగ్రెస్ సర్కారు తీరుపైన, ఆ సర్కారు ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన తీరుపైన ఆగ్రహం వ్యక్తంచేశారు.

**అంబేద్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు**

**కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ**

**అంబేద్కర్‌కు గౌరవం ఇవ్వలేదు...**

**మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా...**



ఎన్నికల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ అలవిగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట బడుగు, బలహీన వర్గాల ప్రజలను వంచించిందని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా ఆ మహనీయుడి స్మృతివనంలో జరిగిన జయం తి వేడుకల్లో కేటీఆర్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కారు తీరుపైన, ఆ సర్కారు మిగతా 2లో

## గనుల రంగంలో సంస్కరణల అమలు



- పారదర్శకంగా వేలం విధానం తీసుకొచ్చాం
- దేశ వ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్‌కు డిమాండ్
- ఉపకరణాల స్క్రాప్ నుంచి రీసైక్లింగ్‌పై దృష్టి పెట్టాం
- క్రిటికల్ మినరల్ బ్లాక్స్ వేలంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

గనుల రంగంలో అనేక సంస్కరణలను అమలు చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మిగతా 2లో

# మండుతున్న ఎండలు

**- 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు, ప్రజలు ఉక్కిరిబిక్కిరి**

**- మధ్యాహ్నం రోడ్లపై నిశ్శబ్దం, బయటకు రావాలంటే భయపడుతున్న జనాలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ఎండ బీభత్సం సృష్టిస్తోంది. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే 40 డిగ్రీల మార్క్ దాటిన ఉష్ణోగ్రతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రత మొదలవుతుండగా, మధ్యాహ్నానికి మండుతున్న ఎండతో బయట అడుగు పెట్టడమే కష్టంగా మారుతోంది. వేడి గాలులు ముఖంపై తాకుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల తర్వాత రోడ్లు పూర్తిగా వెలవెలబోతున్నాయి. అత్యవసర పనులు తప్ప ప్రజలు బయటకు రావడం మానేశారు. వడగాలులతో నరకయా తనవడగాలులు తీవ్రంగా వీచడంతో పరిస్థితి మరింత భయంకరంగా మారింది. చెట్లు, నీడల లేమితో నగరంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఇంకా ఎక్కువగా అనిపిస్తున్నాయి. బస్సు స్టాపులు, రహదారులపై ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూలీలు, కార్మికుల పరిస్థితి దయనీయం రోజువారీ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు ఎండలో పని చేయాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తలకు గుడ్డలు కట్టుకొని, నీళ్లు తాగుతూ పనిచేస్తున్నా ఎండ తీవ్రతను తట్టుకోలేక అలసటకు గురవుతున్నారు. కొందరికి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తున్నాయి.

### ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులు

వడదెబ్బ, డీహైడ్రేషన్ కేసులు ఆసుపత్రుల్లో పెరుగుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. శరీరంలో నీటి కొరత వల్ల తల తిరగడం, వాంతులు, అలసట వంటి సమస్యలు ఎక్కువవుతున్నాయి.

### విద్యుత్ డిమాండ్ పెరుగుదల

ఎండ తీవ్రతతో కూలర్లు, ఎయిర్ కండీషనర్ల వినియోగం భారీగా పెరిగింది. దీంతో విద్యుత్ డిమాండ్ పెరిగి కొన్ని ప్రాంతాల్లో లోడ్లు పెరుగుతున్నాయి. ప్రజలు విద్యుత్ కోతలతో కూడా ఇబ్బందులు పడుతున్నారు.

### అధికారుల హెచ్చరికలు


జిల్లా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. తాగునీరు ఎక్కువగా తీసుకోవాలని, తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు.

### ఇంకా పెరగనున్న ఎండ తీవ్రత

వాతావరణ నిపుణుల ప్రకారం రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

## పుట్టవాని గూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**:సర్పంచ్ కాట్రవత్ చాప్లి భాస్కర్ నాయక్**



కేశంపేట్,ఏప్రిల్ 14(నేటి శుభోదయ):ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర ఆలోచనలు నేటి సమాజంలోని యువతకు ఎంతో అవసరం అని పుట్టవాని గూడ గ్రామ సర్పంచ్ కాట్రావత్ చాప్లి భాస్కర్ నాయక్ తెలిపారు.మంగళవారం పుట్టవాని గూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను గ్రామ కార్యదర్శి సందీప్,ఉపసర్పంచ్ వేముల రాజు,వార్డు సభ్యులతో కలిసి ఘనంగా ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి కృష్ణ,కేశంపేట నరసింహ,పట్నం కుమార్,రమేష్,రాములు,శంకర్,అంజమ్మ బాలు, డీఎస్సీ కేశంపేట మండలం కో కన్వీనర్ తిమగల రవి మహారాజ్,అంగన్వాడి టీచర్ సువర్ణ,గ్రామ సభ్యులు పెద్దిని చెన్నమ్మ,జంగ లింగమయ్య, పోతర్ల పద్మమ్మ,ఇస్తారమ్మ,కేశంపేట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం కూడలిలో అంబేద్కర్ విగ్రహం సుందరీకరణ పనులకు శంకుస్తాపన



మంథని / మహాదేవపూర్, ఏప్రిల్ -14, నేటిశుభోదయ : మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలంలోని అన్నారం కూడలి వద్ద మూడేళ్లుగా నిరాధరణకు గురవుతున్న అంబేద్కర్ విగ్రహానికి సుందరీకరణ పనులకు మంగళవారం బహుజనసేన ఆధ్వర్యంలో శంకస్థాపన చేశారు. కాళేశ్వరం ప్రధాన రహదారి అన్నారం కూడలిలో మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం ఎలాంటి ఆలానాపాలానా లేక అగౌరవం జరుగుతున్నందున సుందరీకరణ చేసి మెట్లు ఏర్పాటు చేసి మహనీయుని విగ్రహం గౌరవం లభించే కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి శంకస్తాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, అన్నారం సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ సమ్మయ్య, నాయకులు శ్రీపతి బాపు, శంకర్ లాల్, కొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు రోడ్ భద్రతపై అవగాహన కార్యక్రమం



వికారాబాద్ 14ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం లో అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానికంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు చంద్రకాంత్, ప్రభాకర్ రెడ్డి తదితర నాయకులు, ప్రజలు కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలను అందించిన మహానుభావుడిగా ఆయన సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమం అనంతరం నవాబ్‌పేట ఎస్ఐ ఆధ్వర్యంలో రోడ్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా



పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ ఉపయోగించడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే రోడ్ భద్రతతో పాటు సామాజిక భద్రత పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. ప్రతి ఒక్కరూ తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కుల వివక్షత నుంచి సమాజాన్ని కాపాడండి

**--విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం.**

**-ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.**



ఏన్కూర్, నేటి శుభోదయ:: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వివిధ రాజకీయ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఏన్కూర్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయపార్టీ నాయకులు మాట్లాడుతూ.... సమాజంలోని అసమానతలు పోవాలి అంటే విద్య ఒక్కటే మార్గమని, అందరికీ సమ న్యాయాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో ఓటు హక్కు ఆయుధంగా అందించిన వ్యక్తి అని, మనిషిని మనిషిగా గుర్తించాలని కోరారు. అంబేద్కర్ చూపిన మార్గం విద్య, సమానత్వం ,స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని ,ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాల ను ఆచరణలో పెట్టాలి అని సూచించారు. యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలు సాధించాలని యువతను కోరారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని వివిధ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని ఎంతో కష్టపడి ముందు తరాల కోసం రాజ్యాంగంలో అనేక హక్కులు కల్పించి, బడుగు, బలహీన వర్గాలు, మహిళలకు, మైనార్టీలకు అనేక సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తిని పలువురు పేర్కొన్నారు . ఆయన ఆలోచనలు ,సిద్ధాంతాలు మనకు ఎల్లప్పుడూ మార్గదర్శకాలు అని పలువురు పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు ,జిల్లా కిసాన్ మోర్చా సెక్రెటరీ నరుకుల వెంకటేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షుడు నలబోతుల రమేష్, దర్గయ్య, భూక్య నాగేంద్రబాబు, తిమ్మారావుపేట గ్రామ సర్పంచ్ సుమలత, రాజలింగాల సర్పంచ్ నవీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ఎండ్రాతి మోహన్ రావు, బాదావత్ బాలాజీ, భూక్య బాలాజీ, పూర్ణ కంటి నాగరాజు, గడ్డం వెంకటేశ్వర్లు, ఇటుకా ల రాజు, ఎస్కే కాసిం ,సిపిఎం పార్టీ నాయకులు నాగేశ్వరరావు, ఏర్పుల రాములు, ఎస్కే జానీ , తంబళ్ల నరేందర్, పాశం భరత్,చరణ్తదితరులు పాల్గొన్నారు.

## పన్నూర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకలు




మంథని/ రామగిరి, ఏప్రిల్ -14, నేటిశుభోదయ :పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని పన్నూర్ గ్రామపంచాయతీ లో స్థానిక సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతినీ గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి ఎం. సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భూక్యా ప్రేమలత, ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, వార్డు సభ్యులు తన్నీరు ప్రదీప్, కుంట విజయ్ కుమార్, మొతుకూరి స్వప్న, ఎం డి నూర్జహాన్, నాగుల రమాదేవి, గౌడ వైష్ణవి, కలువల రఘుపతి, ఈ పంచాయతీ ఆపరేటర్ బోడ వెంకటేష్, గ్రామస్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోధుమగూడలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ



వికారాబాద్ 14 ఏప్రిల్ నేటి శుభోదయ: వికారాబాద్ జిల్లా గోధుమగూడ గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ స్వర్ణలత మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ చేసిన మహత్తర సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యతపై ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని వక్తలు సూచించారు.సర్పంచ్ స్వర్ణలత మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ముగిసింది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




మంథని, ఏప్రిల్ -14, నేటిశుభోదయ : మంథని పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తామని కేవలం దళితులకు సంబంధించిన వారే కాదు అని, అన్ని వర్గాలకు అన్ని కులాలకు సంబంధించినటువంటి అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.మా నాయకుడు రాహుల్ గాంధీ ప్రతినిత్యం అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని చేతిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా ముందుకు పోవాలని తెలుపుతున్నారని. మా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరికీ మేలు జరగాలి అందరు బాగుండాలని



కోరుకుంటున్నాం అని అన్నారు. గత 10 సంవత్సరాల కాల హయంలో ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి బడుగు బలహీన వర్గాలకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తా ఉన్నాం, మంథని పట్టణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద పోటీ పరీక్షలకు సన్నధమయ్యే వారి కోసం మంథనిలో బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోటీ పరీక్షలకు సమర్థమయ్య విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేపించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంబేద్కర్ చూపించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయం సాధనలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సెల్ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో ఆధ్యాత్మిక ప్రభ హనుమత్ నామస్మరణతో పులకించిన మంత్రి పొంగులేటి నివాసం



ఖమ్మం, కల్లూరు, నేటి శుభోదయ ::: భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక పరిమళాల మధ్య కల్లూరు మండలం నారాయణపురం గ్రామం పులకించిపోయింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగృహంలో హనుమాన్ చాలీసా పారాయణ ఘట్టం అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ సాగింది. మంగళవారం నాటి పవిత్ర ఘడియల్లో ఆంజనేయ స్వామి స్తోత్ర పారాయణంతో మంత్రి నివాసం ఆధ్యాత్మిక వేదికను తలపించింది. - కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక ఆరాధన ఈ పవిత్ర కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు భక్తితో పారాయణం చేశారు. కుటుంబ సభ్యులందరూ ఏకమై సామూహికంగా హనుమాన్ చాలీసా పఠిస్తుంటే ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.- శుభం భూయాత్ - రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ కేవలం ఆధ్యాత్మిక సాధనకే కాకుండా, లోక కళ్యాణార్థం, రాష్ట్ర



ప్రజలందరి క్షేమం కోరుతూ ఈ పారాయణాన్ని నిర్వహించారు. “రామదూత“ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## వెల్జాల్ లో ఘనంగా డా“ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి**

**-భారతరత్న డా. బీ.ఆర్. అంబేద్కర్ ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాత**




నేటిశుభోదయ: తలకొండపల్లి :భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డా. బీ.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించిన భాజపా నాయకులు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని చలివేంద్రం దగ్గర భారతరత్న డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి నిర్వహించిన బిజెపి నాయకులు.తిరుమణి రాఘవేందర్ గౌడ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో బీజేపీఎన్డీయే ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. ఆయన సేవలకు గౌరవంగా తీసుకున్న కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు:భారతరత్న పురస్కారం,బాబాసాహెబ్ 1990లో అత్యున్నత పౌర పురస్కారం ‘భారతరత్న‘ అందించడంలో బీజేపీ మద్దతుతో ఉన్న ప్రభుత్వం కీలక పాత్ర పోషించి, ఆయన గౌరవాన్ని ఇనుమడింపజేసింది.పంచతీర్థ్ అభివృద్ధి.బాబాసాహెబ్ జన్మభూమి, శిక్షాభూమి, దీక్షాభూమి,మహాపరినిర్వాణ భూమి మరియు చైత్యభూమిలను ‘పంచతీర్థ్‘గా గుర్తించి మోదీ ప్రభుత్వం అత్యద్భుతంగా అభివృద్ధి చేసింది.రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26వ తేదీని “రాజ్యాంగ దినోత్సవం“గా ప్రకటించి,రాజ్యాంగంపై దేశ ప్రజలకు అవగాహన కల్పించే సంప్రదాయాన్ని ప్రారంభించింది.అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రం ఢిల్లీలో భారీ నిధులతో ‘డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‘ను నిర్మించి, ఆయనపై పరిశోధనలకు మరియు సామాజిక న్యాయానికి వేదికగా నిలిపింది.

భీమ్ అప్ తో దేశ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన డిజిటల్ పేమెంట్ యాప్‌కు బీమ్ అని పేరు పెట్టి ఆయన దార్శనికతను గౌరవించింది.సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుని అడుగుజాడల్లో నడుద్దాం అంటూ వెల్జల్ గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించిన బిజెపి నాయకులు తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఆయిల్ శ్రీశైలం గౌడ్ విజయ్ కుమార్ యాదవ్ మొగిలిశెట్టి శేఖర్ మరియు ఎండి ఆరిఫ్,ప్రసాద్ గౌడ్,శ్రీనివాసులు, ఎండి షఫీ,సతీష్,సత్యనారాయణ,మొగిలి శెట్టి లింగం,మరియు గ్రామ ప్రజలు పాల్గొని అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చేయొద్దు చిన్న వయస్సు యువకులే చనిపోతున్నారు

**ఏ రైడ్ ఏ లైవ్ కార్యక్రమంలో యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి**

**యాచారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధు**



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 14:యాచారం మండల పరిధిలోని మాల్ మార్కెట్ లో నల్లవెల్లి వెళ్లే దారిలో యువకులతో మాట్లాడుతూ, సీఐ నందీశ్వర్ రెడ్డి 20 నుంచి 25 మధ్యలో యువతి యువకులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి యాక్సిడెంట్ రూపంలో చనిపోతున్నారు. కనుక మాల్ మార్కెట్ ప్రాంతంలో నల్లవెల్లి గ్రామం, దాతపల్లి నల్లవెల్లి తండా ,వెళ్లే దారిలో డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన సదస్సులో సిఐ నందీశ్వర్ రెడ్డి. గతంలో జరిగిన యాక్సిడెంట్లు ఆ రూట్ లో వెళ్లే తల్లిదండ్రులతో ఏ రైడ్ ఏ లైవ్ కార్యక్రమంలో తల్లిదండ్రులకు అవగాహన చేస్తూ తల్లిదండ్రులతో మాట్లాడుతున్న యాచారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి. మన పిల్లల్ని మనమే బాధ్యతాయుతంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తల్లిదండ్రులతో యాచారం పోలీస్ తాగి వాహనాలను నడిపితే సహించమని అన్నారు. తల్లిదండ్రులు అందరూ కూడా తన పిల్లల పట్ల పండుగ సందర్భాల్లో



మిత్రులతో కలిసి ఉంటారని వదిలేస్తున్నారు కానీ, తమ పిల్లలు పండగ సందర్భము అని దోస్తాన్ లో ఎక్కువ మద్యాన్ని సేవించి రోడ్డుమీదికి వచ్చి రకరకాల పద్ధతుల్లో యాక్సిడెంట్లు రూపంలో తల్లిదండ్రులకు సోకాన్ని మిగిలిస్తున్నారని యాచారం పోలీస్ భావిస్తుంది.తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి పండుగ సందర్భాల్లో ఫంక్షన్ సందర్భాల్లో పిల్లలతో జాగ్రత్తగా ఉండాలని,తల్లిదండ్రులకు యువతీ యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధు, యాచారం పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితర బాధిత తల్లిదండ్రులుఅందరూ కలిసి,ఈ కార్యక్రమాన్ని మాల్ మార్కెట్లో నిర్వహించారు దీనికి తల్లిదండ్రులలో పాటు యువకులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి, ఏప్రిల్ 14:మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా మల్కాజ్గిరి నియోజకవర్గంలోని గౌతమ్నగర్ డివిజన్ పరిధిలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ఆయన ఆలోచనలు నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు.అలాగే ఇందిరా నెహ్రూ నగర్, మల్లికార్జున నగర్, జ్యోతి నగర్, న్యూ వెంకటేశ్వర్ నగర్ తదితర ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్ మేకల సునీత, రామ్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించి విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు.ఈ కార్యక్రమాల్లో బద్దం పరశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, జేఏసీ వెంకన్న, మాజీ కార్పొరేటర్ మురుగేష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్కు ఘన నివాళులు అర్పించారు.

## (రాగి అంబలి)పంపిణీ చేసిన బొడ్డుపల్లి శ్రీను, యోగేష్

**-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి**

**-మానవసేవ యే మాధవసేవ అంటూ**

**బొడ్డుపల్లి శ్రీను, యోగేష్ ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణి**




నేటిశుభోదయ:తలకొండపల్లి (ఏప్రిల్:14)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామనికి చెందిన బొడ్డుపల్లి శ్రీను, యోగేష్ ఆధ్వర్యంలో వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజీగా, అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్,ప్రసాద్ గౌడ్,రాజు,మొగిలి చెట్టి లింగం, సాయి, సత్యనారాయణ గౌడ్, ఆరిఫ్,సతీష్ చారి,షాఫీ, ,వృద్ధ్య,గ్రామస్తులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు॰

## గుంజపడుగులో అంబేద్కర్ జయంతి వేడుకలు



మంథని, ఏప్రిల్ -14, నేటిశుభోదయ : మంథని మండలం గుంజపడుగు గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సామాజిక సేవా కార్యక్రమం లో భాగంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ వీరబోయిన రాజేందర్ పౌర సమాచారం సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ఎల్క సదానందం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు దేవళ్ళ విజయకుమార్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్ అపోలో రి చ్ హాస్పిటల్ వారి ద్వారా హెల్త్ క్యాంప్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య బానిష్ ఉప సర్పంచ్ ఎల్క లక్ష్మీ సదానందం పాలకవర్గ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు బోగే విజయ్ కుమార్ బోగే తిరుపతి జన్నే శ్రీనివాస్ బోగే రాజేశం బోగే మధునయ్య కాశీపేట సాగర్ ఇందారపు మల్లయ్య బోగే స్వామి ఇందారపు నరసయ్య మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగింది.

# ఖమ్మంలో “గంజాయి“ గ్యాంగ్‌ల ఆగడాలు

**– మత్తు మత్తులో మానవత్వం మరిచిన యువత**

**– నగర శాంతిభద్రతలకు పెను సవాల్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, “నేటి శుభోదయ“ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతున్న ఖమ్మం నగరం ప్రస్తుతం మత్తు పదార్థాల ముప్పుతో కుదేలవుతోంది. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం విపరీతంగా పెరిగిపోవడంతో యువత ప్రమాదకర దిశలో అడుగులు వేస్తోంది. మత్తుకు బానిసలైన యువకులు గుంపులుగా ఏర్పడి నగరంలోని వివిధ ప్రాంతాల్లో అల్లర్లు సృష్టిస్తూ ప్రజలకు భయాందోళనలు కలిగిస్తున్నారు.నగరంలోని సంభాని నగర్ బోర్డు సెంటర్, ఇసుక ట్రాక్టర్ల సెంటర్, మమత రోడ్, రాపర్తి నగర్, కాల్వోడ్, శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్, సారథి నగర్, రైల్వే బ్రిడ్జి కింద, మామిళ్లగూడెం, అల్లీపురం క్రాస్ రోడ్డు, శ్రీశ్రీ సర్కిల్, బైపాస్ రోడ్డు వంటి ప్రాంతాలు గంజాయి గ్యాంగ్‌లకు అడ్డాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడపడితే అక్కడ మత్తు పదార్థాలు అందుబాటులో ఉండటం పరిస్థితిని మరింత తీవ్రమయ్యేలా చేస్తోంది.ముఖ్యంగా సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ఈ గ్యాంగ్‌లు రోడ్లపై గుంపులుగా తిరుగుతూ గొడవలు పెట్టుకోవడం, దారిలో వెళ్తున్న వారిని బెదిరించడం వారి నుండి డబ్బులు వసూలు చేయడం వంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. కొన్నిసార్లు చిన్న విషయాలకే పెద్ద గొడవలకు దిగుతూ ప్రజల్లో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఈ గంజాయి బ్యాచులకు భయపడిపిళ్లలు, చిన్నారులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. రాత్రివేళల్లో మాత్రమే కాకుండా పగటి పూట కూడా ఈ గ్యాంగ్‌ల ప్రవర్తన అదుపు తప్పుతోందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాసంస్థలు, విద్యార్థులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ ప్రభావం మరింత ఎక్కువగా కనిపిస్తోంది. ట్యాంక్ బండ్, మమత రోడ్డులోని వైద్య కళాశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థల పరిసరాల్లో గంజాయి వినియోగం పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. చదువు మీద దృష్టి పెట్టాల్సిన యువత మత్తు సంస్కృతికి ఆకర్షితులవడం భవిష్యత్తుపై నల్ల మబ్బులు కమ్ముకుంటున్నాయనే సంకేతాలు ఇస్తోంది.

కొందరు విద్యార్థులు కూడా ఈ గ్యాంగ్‌లతో కలిసిపోతున్నారన్న వార్తలు వినిపించడం పరిస్థితి ఎంత ప్రమాదకరమో తెలియజేస్తోంది.ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే కొన్ని పాన్ షాపులు, చిన్న చిన్న దుకాణాల ద్వారా గంజాయి , గుట్కా, అంబర్ వంటి ఇతర మత్తు పదార్థాలు విచ్చలవిడిగా విక్రయమవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. లాభాల కోసం కొందరు వ్యాపారులు యువతను మత్తు బారిన పడేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మత్తు పదార్థాల సరఫరా గొలుసు కట్టుగా బలంగా ఉండటంతో ఈ వ్యాపారం నగరంలో వేగంగా విస్తరిస్తోందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ గ్యాంగ్‌లు మత్తులో ఉన్న సమయంలో తమ చర్యలపై నియంత్రణ కోల్పోయి, ఎవరికైనా హాని చేసే పరిస్థితులు కూడా నెలకొంటున్నాయి. కొన్ని చోట్ల గొడవలు హింసాత్మకంగా మారి గాయాలకు దారితీస్తున్నాయని సమాచారం. ఇటువంటి ఘటనలు పెరుగుతుండటం నగర శాంతిభద్రతలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇంత జరుగుతున్నప్పటికీ పోలీసు వ్యవస్థ తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల గంజాయి గ్యాంగ్‌లు స్వేచ్ఛగా తిరుగుతుండటంతో పోలీసులు ఉన్నారా లేదా అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

కొంతమంది పోలీసులు ఈ గ్యాంగ్‌లకు భయపడుతున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజలు మాత్రం కఠిన చర్యలు తీసుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎదురు చూస్తున్నారు. గంజాయి సరఫరా చేసే నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించి, విక్రయ కేంద్రాలపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా పాన్ షాపులు, అనుమానాస్పద ప్రదేశాలపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని కోరుతున్నారు.అలాగే యువతను మత్తు బారినుంచి బయటపడేసేందుకు అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, విద్యాసంస్థల్లో ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని సూచిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై మరింత పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోకపోతే ఖమ్మం నగరం మత్తు ముప్పులో కూరుకుపోయే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. గంజాయి గ్యాంగ్‌లపై ఉక్కుపాదం మోపి నగరాన్ని సురక్షితంగా మార్చాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

# మనం గౌరవంగా బతుకాలన్నదే మహనీయుల ఆలోచన

**– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని, ఏప్రిల్ -14, నేటిశుభోదయ : మన సమాజం గౌరవంగా బతుకాలన్నదే మహనీయుల ఆలోచన అని, ఆనాడు ఆ ఆలోచన చేసిన మహాత్మాజ్యోతిరావు పులేసు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలో అంబేద్కర్నగర్. ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటి వరకు మహనీయుల చరిత్రను తెలుసుకోమో అప్పటి వరకు చరిత్రను సృష్టించలేమన్నారు. 199 సంవత్సరాల క్రితం మనకోసం ఆలోచించి అవమానపడి చనిపోయిన మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మనకు ఓటు ఉంటేనే గౌరవిస్తరని ఆనాడే ఆలోచన చేసి ఓటు ఇచ్చినా ఇవాల్టి వరకు ఎదుటి వాళ్లు ఎందుకు గౌరవించబడుతాండ్లో బీసీలు ఎస్సీలు మైనార్టీలు ఎందుకు అగౌరవించబడుతుండ్లో అర్థం కావడంలేదని ఆయన వాపోయారు. 80శాతం ఉన్న మన ఓట్లను వేయించుకుని మూడు ఓట్లు ఉన్న ఒక కుటుంబం రాజ్యం ఏలుతూ మన ఆత్మగౌరవం, సమాజం ఆకలి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. మహనీయులు ఎప్పటి వరకు సమాజంకు తెలియదో అప్పటి వరకు గౌరవించబడమని అర్థం అయిందని, ఆ అమానం నుంచి ఉద్భవించిందే ఈ మహనీయుల దీక్ష అని ఆయన అన్నారు. ఆనాడు అంబేద్కర్నగర్లోకి కుంటలోకి మురికినీరు తీసుకువచ్చి ఇప్పుడున్న ఎమ్మెల్యే మళ్లీ అదే అంబేద్కర్కుంటను మురికికూపంలా మార్చాలని చూస్తున్నారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బన్నెచెరువు నుంచి నీళు అంబేద్కర్కు తీసుకువచ్చి, మూడేళ్ల కాలంలో చుక్కనీరు రాకుండా చేశారన్నారు. రాహుల్గాంధీ రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుంటే ఇక్కడి ఎమ్మెల్యే మాత్రం రాజ్యాంగం పట్టుకోడన్నారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో అంబేద్కర్ ఫోటోలు ఫ్లెక్సీలో పెట్టి అధికారంలోకి వచ్చినతర్వాత ఎక్కడా ఫోటోలు కన్పించడం లేదని, మూడు ఓట్లు ఉన్న కుటుంబానికి 80శాతం ఉన్న సమాజాన్ని వాడుకోవడం తప్ప వారి గురించి ఆలోచన చేయరన్నారు. మనం ఓట్లు వేసి గెలిపించి అధికారం ఇస్తే ఐటీ కంపెనీలు వస్తే ఓట్లేసిన సమాజానికి భవిష్యత్ కోసం మాత్రం ఆలోచన చేయరన్నారు. రాజ్యాంగంలో పదేండ్ల వరకు అందరు సమానం కావాలని ఉంటే 75ఏండ్ల తర్వాత కూడా ఇండ్లు, పెన్షన్ ఇచ్చినం ఎమ్మెల్యే చెప్పుకోవడం ఎంత అవమానమో అని అన్నారు. ఎన్ని ఆటంకాలు ఇబ్బందులు ఎదురైనా సమాజం చైతన్యం మేలు కొలుపుకు తాము పోరాటం చేస్తామని, ఈనాడు రామగుండం ఎమ్మెల్యే నరికేస్తం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇక్కడే ఐస్ గడ్డతో చంపేసే ఎమ్మెల్యే ఉండగా మీరు నరుకుడెందుకన్నారు. ఎమ్మెల్యేలకు అర్థం కావాలే ఇండ్లు కూలిగొట్టినంత ఈజీ కాదు నరికేస్తమని మాట్లాడటం అని అన్నారు. అట్టడుగు వర్గాల కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులే తమకు ఆదర్శమని, ఆ దిశగానే పోరాటం చేస్తామని అన్నారు. అనంతరం మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దీక్షాపరులను స్థానిక నాయకులు పూలతో అభిషేకం చేసి అభినందనలు తెలిపారు.


## రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో కూసుమంచి ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థినికి తృతీయ బహుమతి

**– రాష్ట్ర మంత్రులు అడ్లూరు లక్ష్మణ్, సీతక్క లచే బహుమతి ప్రధానం**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో కూసుమంచి ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థిని రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచారు “బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల ప్రభావం -మారిన బడుగు వర్గాల బతుకు చిత్రం“ అనే శీర్షికపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో (ప్రీ -మెట్రిక్ కేటగిరిలో) కూసుమంచి ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఎస్ సి డి డి బాలికల వసతి గృహం విద్యార్థిని ఎన్. రమ్య తృతీయ బహుమతిని గెలుచుకుంది .ఈ బహుమతిని మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ లో అధికారికంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ( సీతక్క) చేతుల మీదుగా జ్ఞాపిక ,ప్రశంస పత్రం,రూ. 1000 నగదు బహుమతిని అందుకున్నారు. ఇదే విద్యార్థిని ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి బాలికల ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి జి వినోద పాల్గొన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ , అదనపు సంచాలకులతో పాటు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు జి జ్యోతి ,అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవూఫ్ లకు విజేత రమ్య ,హెచ్ డబ్ల్యు ఓ.జి. వినోద కృతజ్ఞతలు తెలిపారు.

## జల్ పల్లి అంబేద్కర్ చౌరస్తాలో 135వ ఘనంగా జయంతి వేడుకలు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధి బాలాపూర్ మండలం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధి జల్ పల్లి సర్కిల్17. జల్ పల్లి గ్రామం అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత పీడిత ప్రజల అభివృద్ధి కోసం జీవితాన్ని దార పోసిన మహానీయుడు డాక్టర్ బీహార్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గ్రహాలకు పూలమాలలు వేసి ఇవాళ అర్పించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ ముఖ్య అతిథులుగా పాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి మరియు జల్ పల్లి డివిజన్65 అధికారులు శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబా. కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ మాజీ కౌన్సిలర్లు బుడుమాల యాదగిరి. కే లక్ష్మీనారాయణ. షేక్ అఫ్జల్. బిజెపి నాయకులు గొరిగే. మల్లేష్. డి బాలరాజ్ గౌడ్.గౌర మురళి.మామిడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ. కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఆదిలా జంగయ్య.నవీన్ గౌడ్. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వై దేవేందర్. ఇన్చార్జి వై శివకుమార్. సీనియర్ నాయకులు గడ్డల రవీందర్. వై రామారావు. వై యాదగిరి. వై నరసింహ. మాజీ మండల అధ్యక్షులు జి ఆర్ దానయ్య. గ్రామ పెద్దలు వై సురేష్. వై సుదర్శన్. వై మహేందర్. మరియు యువకులు జి సురేందర్. వై జ్ఞానేశ్వర్. వై జీవన్. మంద నర్సింగ్ రావు. జె రాజు.మంద నరేందర్. వై శ్రీనాథ్ డీజే. వై సాయి కిరణ్. మంద ప్రశాంత్.వై వెంకటేష్. వై కార్తీక్. వై రోహిత్. మరియు జిహెచ్ఎంసి సిబ్బంది సూపర్వైజర్ బి కుమార్. నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రహదారి భద్రతపై గ్రామ ప్రజలు పాటించవలసిన నియమాలపై ప్రతిజ్ఞ చేయించిన గ్రామ కార్యదర్శి సందీప్



కేశంపేట్,ఏప్రిల్ 14(నేటి శుభోదయ):రహదారి భద్రతపై గ్రామ ప్రజలు పాటించవలసిన నియమాలపై ప్రతిజ్ఞ చేయించిన గ్రామ కార్యదర్శి సందీప్.మంగళవారం పుట్టవా ని గూడ గ్రామంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం గ్రామ సర్పంచ్ కాత్రావత్ చాప్లి భాస్కర్ నాయక్ లతో కలిసి ప్రజలందరికీ రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రహదారి నాగరికతకు చిహ్నం,ప్రయాణం ప్రగతికి సాంకేతం,సాంకేతిక యుగంలో వారసులమైన మనకు ప్రయాణం ఒక తప్పనిసరి అవసరమన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ పోలీసులను గౌరవిస్తూ వివేచనతో వాహనాలను వినియోగించడం మన కర్తవ్యం అని ఆయన సూచించారు.అంతేకాకుండా జీబ్రా క్రాసింగ్ ల వద్ద మాత్రమే రోడ్డు దాటడం,బస్ ఆగినప్పుడు మాత్రమే ఎక్కడం దిగడం చేయాలని ఆయన సూచించారు.ప్రయాణం ఎంతో విలువైనది.హెల్మెట్,సీట్ బెల్ట్ లేకుండా,మితిమీరిన వేగంతో,నిర్లక్ష్యంతో అవగాహనరాహిత్యంతో వాహనాలు నడపడం చాలా ప్రమాదం అని ఆయన సూచించారు.ప్రమాదం సంభవించినప్పుడు దిద్దుకోలని తప్పు చేసిన వారం అవుతామని ఆయన తెలిపారు.అందుకు తగిన వయసు లేకుండా,లైసెన్స్ లేకుండా,సెల్ఫోన్లో మాట్లాడుతూ,మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం వలన జీవితాలను నాశనం చేస్తుందని ఆయన ప్రచారం చేశారు. రహదారులు నీడమీ ఇచ్చే చెట్లు మోసపోయే వాళ్లే తప్ప కష్టపు మరకలతో తడిసిపోకూడదని విజ్ఞతతో వ్యవహరిస్తానని ఆత్మసాక్షిగా ప్రమాణ చేస్తున్ననని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల రాజు,వార్డు సభ్యులతో కలిసి ఘనంగా ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి కృష్ణ,కేశంపేట నరసింహ,పట్నం కుమార్,రమేష్,రాములు,శంకర్,అంజమ్మ బాలు,డీఎస్సీ పార్టీ కేశంపేట మండలం కో కన్వీనర్ తిమ్మగల రవి మహారాజ్,అంగన్వాడి టీచర్ సువర్ణ,గ్రామ సభ్యులు పెద్దిని చెన్నమ్మ,జంగ లింగమయ్య, పోతర్ల పద్మమ్మ,ఇస్తారమ్మ,కేశంపేట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## - కొండంత పని చేస్తున్నాం, గడప గడపకూ చెప్పండి

**– అధికారం లేక విపక్షం విలవిల, నిప్పు తొక్కిన కోతుల్లా ప్రవర్తన**

**– ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: “గత పాలకులు గోరంత చేసి కొండంత చెప్పుకున్నారు. కానీ మన ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేస్తున్నా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడి ఉన్నాం. కార్యకర్తలు నడుం బిగించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ వివరించాలి“ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొనసాగుతున్నది కార్యకర్తల ప్రభుత్వమని పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలనే తపనతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. కార్యకర్తల కష్టం, పోరాట ఫలితంగానే నేడు మనం అధికారంలో ఉన్నామని, ఆ బాధ్యతను గుర్తెరిగి ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.పదేళ్లపాటు రాష్ట్రాన్ని ఏలిన వారు అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి విమర్శించారు. అధికారం పోయిందన్న కసితో నిప్పు తొక్కిన కోతుల్లా ఎగురు తున్నారని, వారి మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. మనం చేసిన అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమాన్ని గడప గడపకూ వివరించగలిగితే కాంగ్రెస్ విజయ పరంపరను ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులు ఉత్సాహంగా బాధ్యతలు చేపట్టారు. డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామదాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కప్పపహాడ్ గ్రామం లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

బి.ఆర్ అంబేద్కర్ ను యువత ఆదర్శం తీసుకోవాలి

సీపీఎం మండల కార్యదర్శి బుగ్గరాములు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 14:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కప్పపాడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను యువత ఆదర్శం తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు తెలిపారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, కప్పపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం గ్రామ ప్రజలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీడిత ప్రజల ప్రతాపం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమన్నారు. అంటరానివారికి చదువు, సంపద కు నోచుకోని అభాగ్యులకు వెలుగులు పంచిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. తన జీవితం మొత్తం అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని తెలిపారు. భారతదేశం అసమానలతో కూడిన నిచ్చెన మెట్ల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు. లింగ వర్ణ భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించారు. వేల సంవత్సరాలుగా అనేక అసమానతలు కలిగిన దేశంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించారు. రిజర్వేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు వచ్చాయి. మహిళలకు సమాన హక్కు కావాలని తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి మహిళా పక్షపాతిగా నిలిచారు. భారత రాజ్యాంగాన్ని కాపాడు కోసం ప్రతి పౌరుడు కంకణబద్ధులై ఉండాలన్నారు. పేదరికం లెక్కచేయకుండా ఉన్నత చదువులు చదివినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను యువత ఆదర్శం తీసుకొని ఉన్నత ఆశలను సాధించాలని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలన్నారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలమిచ్చిన కప్పపహాడ్ ముస్లిం సోదరులకు, సహకరించిన గ్రామ పెద్దలకు, రాజకీయ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ మునిర్, గ్రామ కార్యదర్శి ప్రభుదాస్, శాఖ కార్యదర్శి విగ్నేష్, నాయకులు వార్డు సభ్యులు ఆనంద్, లక్ష్మరెడ్డి, బాల్ రాజ్, అలివేలు, విజయ, శంకర్,మహిళ సంఘం జిల్లా అధ్యక్షులు విజయమ్మ, సీపీఎం నాయకులు ఇందిరా, నిట్టు నరసింహ, దాసు, రవి, సురేష్, శంకర్, శ్రీనివాస్, బిక్షపతి, రఘు, అశోక్, కాంగ్రెస్ నాయకులు ఉడుతల సతీష్, బుట్టి నరేష్, టిఆర్ఎస్ నాయకులు జలందర్, వీరయ్య, యాదయ్య, బిజెపి నాయకులు బూడిద వెంకట్ రెడ్డి, శ్రీశైలం, అంజయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జడ్. పి. సెంటర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

– పాల్గొన్న ఎంపీజే నాయకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జెడ్పి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం గౌరవప్రదంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీం, కోశాధికారి ఎండి హకీమ్, బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ పాల్గొని అంబేద్కర్ ఆశయాలు, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు విస్తృతంగా హాజరై, సామాజిక సమానత్వం సాధనలో అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా కొనసాగింది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం స్థానిక 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులైన దేవర మంజుల, దయ్యాల కనకదుర్గ, తద్దె లక్ష్మి, ఓరుగంటి భారతమ్మ, పుట్టా కలమ్మ, నారి దీప మరియు కాశిరాజు శ్రీదేవి లకు రూ. ఒక్క లక్ష 116 రూపాయల విలువ గల 7(ఏడు) కళ్యాణ లక్ష్మి చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల పెళ్లి సందర్భంలో వారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయార్థం కళ్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. యువ నాయకులు తుమ్మల యుగంధర్ నాయకత్వంలో ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న సమస్యలు ఒక్కొకటిగా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ప్రజారంజకమైన పాలన అందిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలనాధికారి షేక్ హైమద్, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబిసి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నగర కార్యదర్శి దేవర వెంకన్న, నాయకులు తొగరు భాస్కర్, సింగం అంజయ్య, దయ్యాల నాగేశ్వరరావు, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, కాటం కొమరయ్య, ఎమ్మే రామకృష్ణ, తుపాకుల మధు, సెల్వం జ్ఞానేశ్వర్, మంగ యాదయ్య , వట్టికూటి ఉమా ప్రసాద్, అరూరి నరేష్, మలగ శ్రీకాంత్, కర్రె వినోద్, గొట్టిపర్తి నాగేశ్వరరావు, బండ్రు అయిలయ్య, చీర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమారూర్ గ్రామంలో అరైవ్-అలైవ్ కార్యక్రమాలు..

ఎస్ఐ రామన్ గౌడు రోడ్డు భద్రత మనందరి భాధ్యత.

ప్రజలకు భద్రత నియమాలు అవసరం



వనపర్తి జిల్లా చిన్నంబావి, ఏప్రిల్ 13 నేటి శుభోదయ:రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో 'అరైవ్–అలైవ్' కార్యక్రమాలను నిర్వహించినట్లు ఎస్ఐ రామన్ గౌడ్ తెలిపారు. ప్రజలు ఇంటి నుంచి ఎలా బయలుదేరుతారో, అదే విధంగా సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన వివరించారు.ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎస్ఐ రామన్ గౌడ్ ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ కేతపాక జయమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మండల వ్యాప్తంగా 'అరైవ్–అలైవ్' కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నాయని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మరియు రోడ్డు పక్కన నడిచే వారు ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవగాహన లోపమే ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించిన ఆయన, గ్రామాల్లో ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలను తాత్కాలికంగా పూడ్చాలని, మూలమలుపుల వద్ద పెరిగిన చెట్లు, పొదలను తొలగించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతపాక జయమ్మ, ఎస్ఐ రామన్ గౌడ్, పోలీసు సిబ్బంది, కానిస్టేబుళ్లు స్వామి, రాంబాబు, పార్వతి, సాయి, గ్రామ నాయకులు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి.లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం నిర్వహించిన వేడుకలలో కృష్ణ ప్రసంగిస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం ఐకమత్యంగా నిలబడటంలో అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే మూలం అని కొనియాడారు. రాష్ట్రాలుగా, ప్రాంతాలుగా, భాషలుగా విడిపోయినప్పటికి బిన్నత్వంలో ఏకత్వం కేవలం బలమైన రాజ్యాంగం ద్వారా మాత్రమే సాధ్యమైందని తెలిపారు. పౌరుల సమానత్వంతో పాటు మహిళా హక్కుల సాధనలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పోరాటం నేటి యువతకు ఆదర్శమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. సమాన వేతనం, మహిళలకు ప్రసూతి సెలవలు, 8 గంటల పనిదినాలు వంటి కీలక చట్టాలను తీసుకురావడంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషి అనిర్వచనీయమని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థను ఏర్పాటు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టంగా నిలబెట్టింది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. కొలంబియా యూనివర్శిటి వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో సైతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని లైబ్రెరిలో ఏర్పాటు చేసి కీర్తిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో నివాళు లర్పించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్,ఏప్రిల్ 14(నేటి శుభోదయ):రాజేంద్ర నగర్ జై భీమ్ జై రామ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని,ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వారికి అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం,ప్రజా సంక్షేమం కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు.జాతి నిర్మాణంలో ఆ మహనీయుడు అందించిన అపూర్వమైన సహకారానికి ఈ దేశం ఎల్లప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు.ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,నియోజకవర్గ పరిధిలోని బిజెపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ మార్గంలోనే నడవాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంజయ్య యాదవ్ నివాళులు





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 14 :షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ గారు సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చూపిన దారిలోనే దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ గారి సేవలు అపారమని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత విద్యపై దృష్టి పెట్టి సమాజంలో మార్పు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ ఎస్సి ఎస్టి కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, అనిత రఘునాథ్ యాదవ్, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, నందకిషోర్, జూపల్లి శంకర్, నాయకులు రవి యాదవ్, సలీం, బిక్షపతి, నర్సింగరావు, వినోద్, పాండు, అభిలాష్, మహమూద్, శీలం శ్రీకాంత్, సంజు నాయక్, రఘు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మియాపూర్ బస్ డిపో వద్ద ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



నేటి శుభోదయ శేరిలింగంపల్లి నీలగిరి వార్త .. :నేడు బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మియాపూర్ ఆర్టీసీ డిపో దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పూలమాలతో సత్కరించడం జరిగినది. అనంతరం డి ఎస్ ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ , మియాపూర్ పలువురు ఆర్టిసి ఉద్యోగులు, ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, యశ్వంత్ లో పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి

మల్లాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో నేడు అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్న వేళ బలమైన, ఐకమత్యంతో కూడిన అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలని వారి దార్శినికతకు ప్రతి ఒక్కరూ నిబద్ధతను పునరుద్ఘాటించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వరూప,వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,వరుణ్ గౌడ్, ప్రశాంత్,స్వాతి రాజేష్,జార్జిరెడ్డి, గ్రామస్తులు దామోదర్ రెడ్డి, పాపిరెడ్డి,కృష్ణారెడ్డి,చిర్ర రాజు, చిర్ర దర్శన్,శ్రీనివాస్ రెడ్డి,శ్రీను,చిర్ర నరసింహ,ఈశ్వర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంకు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం నందు మంగళవారం బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్యాంకు సీఈఓ అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని, భారత రాజ్యాంగ కర్తగా అతని సేవ ఎనలేనిదని పేర్కొన్నారు. బ్యాంకు ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ జాతీయ నేత కనకం జనార్దన్ రావు మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఉండి వారి యొక్క హక్కులను సాధించుకోవాలని, వారి యొక్క కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వహించి భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ బ్యాంకు పురోగతికి తోడ్పడాలని గతంతో పోల్చుకుంటే బ్యాంకు ఉద్యోగులు ఎంతో మెరుగైన జీవితాన్ని అనుభవిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డీజీఎం వేణుగోపాలరావు, మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు.



## మంథని మున్సిపల్ పరిధిలో ఎంపీపీస్ జేబీఎస్ పాఠశాల ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

రూ.32 లక్షలతో నిర్మిత పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం. ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని ఏప్రిల్ -14, నేటిశుభోదయ :మంథని మున్సిపాలిటీ పరిధిలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన ఎంపీపీస్ జే బీ ఎస్ మంథని పాఠశాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గారు ఈ రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో విద్యార్థి, విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ద్వారా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రిపోర్టర్ ఆళ్ళ శేషరెడ్డి సోదరులను పరామర్శించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈనాడు రిపోర్టర్ ఆళ్ళ శేషరెడ్డి, అతని సోదరుడు, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ అంజి రెడ్డిని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియ (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు మంగళవారం పరామర్శించారు.

శేషరెడ్డి తండ్రి గారైన ఆళ్ళ వెంకట రెడ్డి సోమవారం అనారోగ్యంతో మరణించారు.

విషయం తెలుసుకున్న యూనియన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్ అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఏనిగండ్ల శ్రీనివాస రావు తదితరులు అగ్రహారంలోని వారి ఇంటికి వెళ్ళి శేషరెడ్డి సోదరులను పరామర్శించడంతో పాటు మరణించిన వెంకట రెడ్డి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు.

ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని వేడుకున్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# ఊకదంపుడు ఉపన్యాసాలు వద్దు - చరిత్ర సృష్టించండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి**

**నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

**హాజరైన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్ తదితర నాయకులు**

**అంబేద్కర్ కు నివాళి అర్పించిన మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, సిపిఎం నేత రాజు నాయక్, నాయకులు రఘు నాయక్, జనార్ధన్, చెంది తిరుపతి రెడ్డి, కేకే కృష్ణ, బాదేపల్లి సిద్ధార్థ తదితరులు**

**దళిత యువ నాయకుడు జాంగారి రవి ఆధ్వర్యంలో జయంతి సభకు హాజరైన కాంగ్రెస్, టిడిపి, సిపిఎం, తదితర దళిత ప్రజా సంఘాల నాయకులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 14 :మహనీయుల జయంతులు వర్ధన్తులు పురస్కరించుకొని నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం కాదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన ఆశయాలను తూచా తప్పకుండా పాటించి చరిత సృష్టించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కి షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, దళిత నేతలు బాదేపల్లి సిద్ధార్థ, జనార్ధన్, రఘునాయక్, చెంది తిరుపతి రెడ్డి, కేకే కృష్ణ, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి తదితరులు ఘనంగా నివాళులర్పించారు. షాద్ నగర్ కాంగ్రెస్ యువ నాయకుడు, దళిత నేత జంగారి రవి ఆధ్వర్యంలో జరిగిన జయంతి సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రసంగిస్తూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జాతికి ఆయన చేసిన కృషితోపాటు సేవలను ఆయన స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో వివక్షారహిత సామాజిక సమానత్వం కోసం వర్ణ, కుల, మత, లింగ బేధాలు లేకుండా భారతదేశ ఔన్నత్యాన్ని నిలిపే దిశగా కృషి చేసిన మహాదార్శనికుడు అంబేద్కర్ అని కేసీఆర్ అభివర్ణించారు. భారత సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల్లో మానవీయత ఫరిడవిల్లి, విశ్వనరుడుగా భారత పౌరుడు ఎదిగేందుకు దోహదం చేసేలా రాజ్యాంగాన్ని నిర్మించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని శంకర్ పేర్కొన్నారు. దేశ ఫెడరల్ వ్యవస్థ బలోపేతానికి అంబేద్కర్ చేసిన కృషి మహోన్నతమైనదని ప్రశంసించారు. దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం.. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మొదటి రెండున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక కార్యాచరణను అమలు చేసిందని ఈ సందర్భంగా శంకర్ వివరించారు. రాష్ట్రంలో డా. బి. ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో నవ సమాజ నిర్మాణానికి కాంగ్రెస్ పునాది వేస్తుందని, రాష్ట్ర పరిపాలనలో అంబేద్కర్ స్ఫూర్తిని నింపే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను నిత్యం స్మరించుకుంటూ, వారి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేందుకు, రేపటి తరాలలో నిత్య చైతన్యం కలిగించేందుకు అందరు సహకరించాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. శతాబ్దాల కాలంగా సామాజిక వివక్షకు గురవుతున్న ఎస్సీ కులాల ఆత్మగౌరవం ద్విగుణీకృతం చెందాలనే లక్ష్యంతో.. వారికి టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అప్పట్లో 11 జిల్లాల్లో కుల వివక్ష నిర్మూలన కార్యక్రమంపై పర్యటించినట్లు మునుపెన్నడూ లేని విధంగా అందించిన విషయాన్ని ఈ సందర్భంగా బక్కని గుర్తు చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సహా బీసీల ప్రగతి కోసం, మహిళాభ్యున్నతికి నాటి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేసిందని బక్కని తెలిపారు. వాటి కొనసాగింపు ద్వారా మాత్రమే రాష్ట్రంలో బహుజన అభ్యున్నతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తద్వారా మాత్రమే మనం అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించిన వారమౌవుతామని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్ మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగాన్ని తొలగించి మనువాద చట్టని చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తహతహలాడుతుందని దీనిని మేధావులు అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఎం నేత రాజు నాయక్ మాట్లాడుతూ..2014లో అధికారం చేపట్టిన మోదీ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ఒక పథకం ప్రకారం రాష్ట్రాల హక్కులు హరిస్తూ, భారత సమాఖ్య స్వరూపాన్ని దెబ్బ తీసి, ఏక కేంద్ర విధానంగా మార్చటానికి ప్రయత్నిస్తున్నదనీ గతంలో ఇందిరాగాంధీ హయాంలో రాష్ట్రాల హక్కులను హరించటానికి ప్రయత్నిస్తే, నాటి ముఖ్యమంత్రులు జ్యోతిబసు, ఎన్.టి. రామారావు, రామకృష్ణ హెగ్డే, ఫరూక్ అబ్దుల్లా, ఇ.కె. నయనార్ వంటి వారు తీవ్రంగా ప్రతిఘటించారన్నారు.



ఈనాడు బీజేపీ ప్రభుత్వం భారత సమాఖ్య విధానంపై దాడులు చేస్తూ, కేంద్ర ఆధిపత్యం చెలాయించాలనే ఆలోచనతో అధికారాలను తన గుప్పిట పెట్టుకోవటానికి చట్టాల్లో మార్పులు, సవరణలు తెస్తుండటం గమనార్హం అన్నారు. టిజేఏసీ చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ ఆయన అడుగుజాడలలో నడిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి కవితను సభలో చదివారు. పట్టణ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ గొప్ప ప్రపంచ మేధావి అని ఆయన మన దేశంలో పుట్టడం మనకు గర్వకారణం అని తిరుపతిరెడ్డి అన్నారు. 135వ జయంతి వేడుకల నిర్వహణ కమిటీ నాయకుడు జంగారీ రవి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమ విజయవంతం కోసం వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తదితర దళిత సంఘాలు ప్రజాసంఘాలు తదితర పార్టీల నాయకులకు, మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘు నాయక్, పట్టణ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నేత , కేకే కన్స్ట్రక్షన్ అధినేత కేకే కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నేతలు, పంచాయతీ రాజ్ చాంబర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధేపల్లి సిద్దార్థ, కాంగ్రెస్ యువ నేత జాంగారి రవి, కాంగ్రెస్ గిరిజన నేత శ్రీను నాయక్, నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్ , ఇబ్రహీం, జమల్ పూర్, చందూలాల్, సోలీపుర్ శ్రీశైలం గౌడ్, బాలు నాయక్, నెహ్రూ నాయక్, మధవులు యాదవ్, సర్పంచు చందు నాయక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, ఎం ఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోల్లా నర్సిం హ్మా, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగాపగ అనిల్ కుమార్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగి సాయిలు,గణేష్ నాయక్, రాజు నాయక్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగాపగా జంగయ్య,మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, యువ నాయకుడు గుట్ట రాజు, మంగ అశోక్, మార్గం రాజేష్, షాద్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్స్ పెంటయ్య, దిలీప్ కుమార్, మురళి మోహన్, రాజు నాయక్, బచ్చలి నరేష్, ముబారక్, సాధక్, జేఏసీ నేతలు ఎం జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పి శెట్టి కర్ణకర్, నక్క బాలరాజు యాదవ్, నర్సింహులు, గొర్ల రాము,కృష్ణయ్య, సురేష్ కుమార్, రవీంద్రనాథ్,మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భేరి లింగం, సీనియర్ సిటిజన్ టౌన్ అధ్యక్షుడు ఎర్ర నర్సింహులు, క్రాంతి కుమార్ , ఎంఆర్వో వెంకటేష్ ప్రసాద్,కత్తి చంద్రశేఖర్ అప్పా, మేకల వెంకటేష్ , తంగెడ్ పల్లి శంకర్, గడ్డమిధీ రమేష్, గడ్డం శ్రీనివాస్ , గొర్ల రాము నర్సింహులు, బుచ్చన్న, అర్జున్ కుమార్,జంగయ్య, బిష్వ కృష్ణయ్య,అశోక్, గడ్డం జంగయ్య,యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, సిందం విటలయ్య, రాములు, శ్రీను నాయక్, కావాలి యాదయ్య, అంజయ్య, దాసరి అనంతయ్య, రమేష్, దుస్కల్ రాజు, సునీల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్.. అందరికీ ఆదర్శం

**సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్**

**సిడి తాండలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 14 :భారతరత్న డాక్టర్ అంబేద్కర్ నేటి తరంతో పాటు భవిష్యత్ తరాలకు ఆదర్శం,స్ఫూర్తి అని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాలు,ఆదర్శాలు ప్రతి ఒక్కరూ పాటించి ఉన్నతస్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు.యువత రాజ్యాంగ స్ఫూర్తిని పాటించేవిధంగా అడుగులు వేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ నాయక్,సెక్రటరీ రవీందర్ నాయక్,వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్, నందిగామ మండల్ ఎస్టీ సేల్ అధ్యక్షుడు,వార్డ్ సభ్యుడు శ్రీను నాయక్,శాంతి శ్రీను నాయక్, పత్తి శ్రీను నాయక్,నాగేష్ నాయక్,నాయకులు పరశురాం నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో విజయవంతంగా బాబాసాహెబ్ జయంతి

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి**

**అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసిన**

**సర్పంచుల సంఘం అధ్యక్షులు పెంజర్ల సర్పంచ్‌లిఎర్రోళ్ల జగన్**

**సర్పంచ్ ఆధ్వర్యం లో రెడ్ క్రాస్ సొసైటీ సహకారం తో రక్తదాన శిబిరం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 14: కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ వేడుకల సందర్భంగా గ్రామంలో భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు,సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. గ్రామానికి విచ్చేసిన ప్రజలకు ఆయన స్వయంగా భోజనాలు వడ్డించారు. స్థానిక యువజన సంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు పాల్గొని ఐక్యతను చాటారు. కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీల ప్రతినిధులు, గ్రామ వార్డు సభ్యులు బాబాసాహెబ్ ఆశయాలను కొనియాడారు.ఈ సందర్భంగా పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ, "అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు



నేడు అందరికీ అందుతున్నాయని, ఆయన చూపిన బాటలో యువత నడవాలని" పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మామిడి భీమిరెడ్డి మరియు వారి బృందం, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, వివిధ యువజన సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**-పడకల్ గ్రామంలో వరి, మొక్కజొన్న,పొద్దు,**

**తిరుగుడు,వేరుశెనగ పంటల కొనుగోలు ప్రారంభం**

**-కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి**




నేటిశుభోదయ: తలకొండపల్లి వరి,మొక్కజొన్న,వేరుశనగ, పొద్దు తిరుగుడు ధాన్యాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 01:00గంటలకు వరి,మొక్కజొన్న,వేరుశెనగ, పొద్దు తిరుగుడు ధాన్యాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంట్ల కేశవరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ తెలిపారు.మండలంలోని తలకొండపల్లి, పడకల్,వెల్జాల్, గట్టు ఇప్పల పల్లి, చుక్కాపూర్, ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి అమ్ముకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రైతు పక్షపాతి రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని,వరి ధాన్యం సన్న వడ్ల కు ఎకరానికి మద్దతు ధర 2389/- సాధారణం ధర 2300/- రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని,రైతులకు కరెంటు కష్టాలు లేకుండా నిరంతరం కరెంటు సరఫరా చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం.రంగారెడ్డి జిల్లాలోనే పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని పడకల్ గ్రామంలోని వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు చేస్తుందని,పొద్దుతిరుగుడు రైతులందరూ మండల కేంద్రంలో అధికంగా పొద్దు తిరుగుడు పంట వేయడం జరిగింది.పొద్దు తిరుగుడు కొనుగోళ్లకు సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి రైతులందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేటి నుండి వ్యవసాయ కొనుగోలు కేంద్రాలలో రైతుల తెచ్చిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు జరుగుతాయని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ దోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి,కాసు శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘం అధికారులు,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్, భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా అధ్యక్షురాలు రమాదేవి జంగారెడ్డి,వివి గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ మండల అధ్యక్షులు**

**జండగూడెం సుదర్శన్ గౌడ్,గొంగళ్ల హరినాథ్ రెడ్డి**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 14 :కుల, మత బేధం లేకుండా ప్రతి ఒక్కరూ సమానమేనని దిశా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ మండల అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్,గొంగళ్ల హరినాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ మండల అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్,గొంగళ్ల హరినాథ్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, ఇందూరి శ్రీనివాస్,చిల్కమారి నరసింహ, మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు గౌడ్,తుప్పర రమేష్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గోవిందు నాయక్,జోగు బాలరాజ్,కర్రోల్ల లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అంజి నాయక్, మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్,రాజు,తీగాపూర్ ఆంజనేయులు,యువ నాయకుడు సుమన్, నాయకులు జనిగ శ్రీను,కర్రోల రవీందర్,శంకర్,విక్రమ్,శివ, ఈశ్వర్,ఆంజనేయులు, విష్ణు, నరేష్, రమేష్, బాలరాజ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.--- వేడుకగా ప్రమాణ స్వీకారం

## చిన్నంబావి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి

**సందర్భంగా శుభాకాంక్షలు**




వనపర్తి జిల్లా చిన్నంబావి మండల్ నేటి శుభోదయ: తెలియజేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన స్వేచ్ఛను తుంగల్లో తొక్కుతున్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జీవో నెంబర్ 17ను అమల్లోకి తీసుకొచ్చి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణాల్లో ఉన్న పేదల గొంతుకలను నొక్కాలని ఆర్థికంగా వెనకకు నెట్టేయాలని కుట్ర చేస్తున్న ఈ ప్రభుత్వానికి.బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారానే బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని. జీవో నెంబర్ 17 ద్వారా బడుగు బలహీన వర్గాలకు నష్టం చేకూరుతుందని ఈ జాతులకు టెండర్లు వేసుకునే అవకాశం లేకుండా ఈ సామాజిక వర్గాలను వెనకకు నెట్టేయాలని కుట్రతో ఈ జీవోను అమలు చేస్తున్నారు. ఈ జీవోను రద్దు చేయకపోతే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని వనపర్తి జిల్లా స్వేరో ప్రధాన కార్యదర్శి పరిమళ ప్రకాష్. దీ=హా పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్. మాజీ జెడ్పిటిసి వెంకట రవణమ్మ ఉమ్మడి మండల దీ=హా పార్టీ ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి. బాబా సాహెబ్ జయంతి సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అత్యవసర సర్జరీలు నిర్వహిస్తూ పేషెంట్ ప్రాణాలు కాపాడుతున్న జిల్లా ఆసుపత్రి వైద్యులు

**జిల్లా సూపర్డెంట్ డాక్టర్ కే శ్రీధర్**




మంథని / పెద్దపల్లి, ఏప్రిల్ -14, నేటిశుభోదయ :పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన 36 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ అయినారు. వైద్యులు చేసిన పరీక్షల్లో గర్భధారణ గర్భాశయంలో కాకుండా ఫాలోపియన్ ట్యూబులో (ఎక్టాపిక్ ప్రెగ్నెన్సీ) జరిగినట్లు గుర్తించారు. అది పెరిగి పగిలిపోవడంతో (రూపీచర్డ్ ఎక్టోపిక్ ప్రెగ్నన్సీ ) ఆమె పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. ఆమెకు హిమోగ్లోబిన్ కేవలం 7 గ్రాములు మాత్రమే ఉండగా, సిస్టోలిక్ బ్లడ్ ప్రెజర్ 70కి పడిపోయింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వైద్యులు అత్యంత నైపుణ్యంతో తక్షణ శస్త్రచికిత్స (సాల్పింజో-ఓఫరెక్టమీ) నిర్వహించి పేషంట్ ప్రాణాలను కాపాడారు.ఈ శస్త్రచికిత్సలో గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, అనేస్తేషియా డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ సర్జరీ తో పాటు మరొక పేషెంట్ కు యూరాలజీ సర్జరీ కూడా చేయడం జరిగింది. ఈ శస్త్ర చికిత్స లో పాల్గొన్న వైద్యుల బృందం డా. సంతోష్, డా. సాయి ప్రసాద్, డా. రామం. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలలో పాల్గొన్న వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు,కంటి స్కానింగ్, కంటి శస్త్ర చికిత్సలు, కంటికి సంబంధించిన ఫాకో శస్త్ర చికిత్సలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ గారిని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ గారు చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, ఆర్ ఏం ఓ ని, నేరుగా సూపరింటెండెంట్ గారిని సంప్రదిశీచగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్



తెలియచేయడమైనది మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు మరియు ఎవరైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగాలు పెట్టిస్తాం అంటే అలాంటి వారిని నమ్మకూడదు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఏమైనా ఉద్యోగాలు ఉంటే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వారధి సొసైటీ ద్వారానే నియామకాలు వుంటాయి అని తెలిపారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


## వెంకటాపూర్ లో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

**-సర్పంచ్ బుజ్జూరు ముత్తమ్మ అంజన్ రెడ్డి**




నేటిశుభోదయ: తలకొండపల్లి తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ దగ్గర అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆయన యొక్క ఆశయాలను స్మరించుకుంటూ వారి యొక్క జయంతిని పంచాయతీ కార్యదర్శి అలివేలు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని అతిథిగా సర్పంచ్ బూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.నిరుపేదల ఆరాధ్య దైవం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి చంద్రశేఖర్, వార్డు సభ్యులు మొగిలి శెట్టి మహేష్, గొర్రె మల్లేష్,ఆయిల్ పావని శివరామ్ గౌడ్, బైరపాక ఇంద్రమ్మ లాలయ్య,మస్క శేఖర్, కరోబార్ రవి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పబ్బతి వెంకటయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పబ్బతి శ్రీశైలం, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## యువతలో విద్యా చైతన్యం పెంపొందించిన అంబేద్కర్ జయంతి



కేశంపేట, నేటి శుభోదయ : కేశంపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత, నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ "విద్య, సంఘటితత, పోరాటం అంబేద్కర్ ఆశయాలు మన బాట" అని స్పష్టం చేశారు. సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం నెలకొల్పడమే అంబేద్కర్ లక్ష్యమని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా మాత్రమే సమాన హక్కులు కలిగిన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా మార్చుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.యువత అంబేద్కర్ ఆలోచనలను అవలంబించి సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. సామాజిక అసమానతలను నిర్మూలించి, సమగ్ర అభివృద్ధి సాధించడంలో అంబేద్కర్ ఆశయాలు మార్గదర్శకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ వీరేశం, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న త్రివేణి వీరేంద్ర




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అందరికీ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ,స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అనే మహోన్నత విలువలను భారత రాజ్యాంగంలో




ప్రతిష్టించి అణగారిన వర్గాల విముక్తికై జీవితాంతం పోరాడిన మహా మేధావి అని, ఆయన చూపిన మార్గం న్యాయబద్ధమైన సమాజ నిర్మాణానికి శాశ్వత దిక్సూచి అని కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం,సామాజిక న్యాయం సాకారం చేయడం,ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడం మనందరి ప్రథమకర్తవ్యం అనీ, వివక్షత లేని సమాజం కోసం మనమంతా కట్టుదిట్టంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెద్దమారరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో



వనపర్తి జిల్లా చిన్నంబావి, ఏప్రిల్ 14 నేటి శుభోదయ: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చిన్నంబావి మండలంలోని పెద్ద మారూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతాపాగ జయమ్మ లక్ష్మయ్య పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య మాట్లాడుతూడ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సంస్కర్తగా, న్యాయవేత్తగా విశిష్ట స్థానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని "మౌ" ప్రాంతంలో జన్మించిన అంబేద్కర్ జీవితాంతం కుల వివక్ష, అస్పృశ్యత నిర్మూలన కోసం పోరాడారని గుర్తుచేశారు.ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలనే ఆశయంతో ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీతో పాటు ఇతర వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలమైన "సమానత్వం ఐక్యత"ను ముందుకు తీసుకెళ్తూ దళితులు, గిరిజనులు మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని సర్పంచ్ జయమ్మ పిలుపునిచ్చారు. అలాగే మూలే రామకృష్ణ మాట్లాడుతూ.భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ కొందరు వాడు కాదని, దేశంలో ప్రతి ఒక్కరికి ఆరాధ్యుడు అని అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరణలో పెట్టాలని, సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపిటిసి చంద్రయ్య మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛలను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలు అభివృద్ధి దిశగా పయనించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రామన్ గౌడు, వార్డు సభ్యులు మూగి లావణ్య, లక్ష్మి, కే భాగ్యలక్ష్మి, అరుణ, శారద, అన్నలదాసి పురేందర్, పసుల పురేందర్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు హనుమంతరావు, మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉసేన్నయ్య, మాజీ ఎంపిటిసి కే చంద్రయ్య, కే నరసింహ, గడ్డం మద్దిలేటి, మూలే రామకృష్ణ, ప్రజా జ్యోతి రిపోర్టర్ ఎస్ శ్రీనివాసులు, కే శివకృష్ణ, బి ఈశ్వరయ్య, దాసరి వెంకటస్వామి, గడ్డం నరసింహ, ఎస్ చిరంజీవి, కే స్వాములయ్య, కే శివయ్య, మూగి కురుమయ్య, బత్తుల వెంకటరాముడు, కే గోపాల్, నవీన్ కుమార్, అంగన్‌వాడి టీచర్లు బి గోవిందమ్మ, కే గోవిందమ్మ, ఎల్ అరుణ, గడ్డం గంగరాజు, గడ్డం శివ, కే కాసిం, తుంకుంట చిన్న మల్లయ్య, గడ్డం నరహరి, పి కురుమయ్య, రవికుమార్, మొలకలపల్లి కుర్మయ్య, బి శ్రీనివాసులు, డి సురేష్, ఎం మహేష్,కే. ఎల్లయ్య గ్రామపంచాయతీ సిబ్బంది, వాటర్‌మ్యాన్ ఎల్లయ్య, రామకృష్ణ, రాజేశ్వరి, పద్మ, శ్రీనివాసులు, బక్కన్నతో పాటు పలువురు కార్యకర్తలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## విధాతా సొసైటీ సౌజన్యంతో టైలరింగ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ:విధాత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు శ్రీలత




వనస్థలిపురం,ఏప్రిల్14(నేటి శుభోదయ):ప్రతి మహిళ ఇంట్లో ఉండి కాలక్షేపం చేయకుండా కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేందుకు కుట్టుమిషన్ నేర్చుకొని తనకు తాను ఉపాధి సంపాదించుకోవాలని విధాత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు శ్రీలత తెలిపారు.మంగళవారం విధాతా సొసైటీ ఆధ్వర్యంలో టైలరింగ్ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం (స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఇన్ టైలరింగ్) నిర్వహించడం జరిగిందన్నారు.నిరుద్యోగ యువతి,మహిళలకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారి జీవితాల్లో స్వావలంబనను తీసుకురావడం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి బేసిక్ టైలరింగ్ టెక్నిక్స్,అడ్వాన్స్డ్ డిజైనింగ్,బ్లౌజ్,చుడిదార్,పిల్లల డ్రెస్సులు,స్కర్ట్లు మొదలైనవి నేర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో 40 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విధాత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు శ్రీలత నేతృత్వంలో నిర్వహించడం జరిగిందన్నారు.మరిన్ని వివరాలు లేదా పాల్గొనడానికి:9542366556 నంబర్లో సంప్రదించగలరు.

## వెల్లంపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**బాబా సాహెబ్ అంబేద్కర్ వ్యక్తి కాదు ఒక విప్లవం : సిఐ ఒంటెరు రమేష్**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 14 నేటి శుభోదయ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వెల్లంపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన విగ్రహం వద్ద ఘన నివాళు లర్పించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు సైతం జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సిఐ) ఒంటెరు రమేష్ విచ్చేసి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ.. సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో



ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా టీఎంజేఎఫ్ ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ సభ అధ్యక్షత ఉపన్యాసం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చ మహేందర్,గ్రామ మాజీ సర్పంచి నలుబోల కృష్ణయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెండెల మహేందర్, ప్రధాన కార్యదర్శి రావులపల్లి నవీన్,పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్,ఏకు దివ్య విద్యాసాగర్,మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి రవి,ఏకు మనోహర్,నేతాని ప్రభాకర్ రెడ్డి,మచ్చ సురేష్,పెండెల ఉదయ్, బరిగెల సాయికుమార్,జర్నలిస్ట్ పెండెల శ్రీనివాస్, ఒంటేరు సురేష్,తెలంగాణ చందు,తిక్క సంజీవయ్య,రాజయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ముత్తారం మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ముత్తారం:నేటి శుభోదయ-14: ముత్తారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో,ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారులు,నాయకులు,యువకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి,నివాళులు అర్పించి,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ యువకులు అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అంటరానితన నిర్మూలనకై,సమ సమాజ స్థాపనకై,సామాజికన్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషిని నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమాలలో ఎస్ఐ ఎన్.రవి కుమార్,అధికారులు,ప్రజా ప్రతినిధులు,పలు పార్టీల నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,కార్మిక సంఘం నాయకులు,యూత్ నాయకులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు మార్గదర్శకుడు,మాజీ ఎమ్మెల్యే ఎన్ నరేందర్

వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 14 నేటి శుభోదయ: నగరం లోని పలు ప్రాంతాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నగరం లోని కాశీబుగ్గ లో నిర్వహించిన వేడుకల్లో మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడతూ భారత రాజ్యాంగ నిర్మా త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం దళిత నాయకుడు మాత్రమే కాదని దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మార్గదర్శకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కుమారస్వామి, టీ రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, గోరంట్ల మనోహర్,19వ డివిజన్ అధ్యక్షుడు చిలువేరు పవన్, 20 డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్,కుందరపు రాజేందర్, మంతెన అమ్రేష్,బిల్లా శివ ,లడ్డు అభిషేక్, కలివెలి శేషు, వేముల బిక్షపతి,ఎండీ సలీం, కట్కూరి సాయి, బిల్లా వెంకటేష్,మోడెమ్ ప్రవీణ్ ,సుప్రీత్ తదితరులు పాల్గొన్నారు.

## రామయ్యగూడలో హిందూ సమ్మేళనం విజయవంతం




వికారాబాద్ 14 ఏప్రిల్ నేటి శుభోదయ : వికారాబాద్ జిల్లా గంగవరం పరిధిలోని రామయ్యగూడ బస్తీలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. కొండాబాలకృష్ణారెడ్డి గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు కుటుంబ సమేతంగా హాజరై సభను విజయవంతం చేశారు.కార్యక్రమానికి వేదాంత గీత శివం ఫౌండేషన్‌కు చెందిన ఆచార్య అభినవ శంకరానంద స్వాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి కప్పగంతు కోటేశ్వర శర్మ ప్రధాన వక్తగా ప్రసంగించి హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ప్రియా చౌదరి మహిళా వక్తగా పాల్గొని సమాజంలో ధార్మిక విలువలను కాపాడాల్సిన అవసరాన్ని వివరించారు.సభలో పాల్గొన్న వక్తలు హిందూ సమాజం ఐక్యంగా ఉండి ధర్మాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు. హిందూ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, కుటుంబ స్థాయిలోనే ధార్మిక విలువలను పెంపొందించాలని సూచించారు.

హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు సభ విజయవంతంగా ముగిసింది.

## బెక్కెం గ్రామానికి చెందిన దళిత రత్న అవార్డు అందుకున్న దేవని రమేష్ మాదిగ



వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంనేటి శుభోదయ: వనపర్తి, ఏప్రిల్ 14: భారత రత్న, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న దళిత ఉద్యమ కారుడు, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగను "దళిత రత్న" అవార్డుతో సత్కరించారు.ఈ వేడుకలో భాగంగా రమేష్ మాదిగకు మెమొంటో, శాలువా అందజేసి ఘనంగా సన్మానించారు. దళితుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు.

## నాచారం లో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు, విగ్రహా ఆవిష్కరణ

**అంబేద్కర్ జీవిత చరిత్ర ను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి**

**: గ్రామ సర్పంచ్ సారిక - యాదగిరి**



సిద్దిపేట జిల్లా : వర్గల్ మండలం నాచారం గ్రామంలో అంబేద్కర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 సందర్భంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా విగ్రహ ఆవిష్కరించి, నీలి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, దాయనంద్ లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో యువతి యువకులు నడుచుకోవాలని, జయంతి వేడుకలను దసరా, దీపావళి పండుగల వలే జరుపుకోవాలని, ఆయన చూపిన మార్గంలో నడుస్తు, అంటరానితనం, వివక్ష లేని సమాజంకోసం కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యార్థికి తెలిసేలా అంబేద్కర్ జీవన చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరారు. నాచారం గ్రామంలో పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షులు రాములు, కృష్ణ, కమిటీ సభ్యులు దయానండ్, నరేష్, హరి ప్రసాద్, స్వామి, రాజు, గ్రామ నాయకులు జాలిగామ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేటలో ముదిరాజ్ భవన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన మంత్రి వాకిట శ్రీహరి,ఎంపీ ఈటెల రాజేందర్




రాజేంద్రనగర్,ఏప్రిల్14(నేటి శుభోదయ):కోకాపేటలో ముదిరాజ్ భవన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ముదిరాజ్ ముఖ్య నాయకులతో కలిసి సందర్శించిన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,ఎంపీ ఈటెల రాజేందర్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ సమాజ అభివృద్ధి దృష్ట్యా రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేటలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా భవిష్యత్ నిర్మాణ పనులపై నాయకులు సమగ్రంగా చర్చించి,పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పారిశ్రామిక అభివృద్ధి,మత్స్య,యువజన సర్వీసులు,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,ముదిరాజ్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు,తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ భవన్ నిర్మాణం కేవలం ఒక భవనం మాత్రమే కాకుండా,ముదిరాజ్ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ నిర్మాణానికి పూర్తి స్థాయి సహకారం అందిస్తుందని,అవసరమైన అన్ని వనరులను సమకూర్చుతుందని స్పష్టం చేశారు.ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అగ్ర నాయకులు ఒక్కటిగా నిలవడం ఒక గొప్ప ఉదాహరణగా నిలిచిందని,ఇది భవిష్యత్తులో సమాజానికి మరింత బలాన్ని అందిస్తుందని తెలిపారు.ముదిరాజ్ జాతి అభివృద్ధి అనే లక్ష్యంతో అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతున్నామని తెలియచేశారు.పండగ సాయన్న,కొరివి కృష్ణస్వామి,కానిస్టేబుల్ కృష్ణయ్యల వంటి మహనీయుల స్ఫూర్తితో ముదిరాజ్ సమాజ అభివృద్ధి కోసం అగ్ర నాయకులు చేస్తున్న కృషికి ముదిరాజ్ సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తోంది.పార్టీలకు భిన్నమైనా,జాతి అభివృద్ధి కోసం ఒక్కటయ్యామని నిరూపించిన ఈ ఐక్యత మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు బి.ఆర్ అంబేద్కర్

**గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**

**అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పాలకవర్గం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 14 :అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు బి.ఆర్ అంబేద్కర్ అని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు.రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని స్మరించుకుంటూ కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం విలేజ్ సెక్రటరీ దీపిక వార్డు మెంబర్లు వెలిమడుగు అరవింద్ గౌడ్ మైలారం దేవేందర్ మైలారం శ్రీదేవి దయానంద్ మీసాల స్వప్న సామేలు మోడీ వినోద దర్శన్ వడ్ల శివ చారి గుండు జ్ఞానేశ్వర్ అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు తదితరులు పూలమాలలు వేసి పాలకవర్గంతో కలిసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజ్యాంగ రచన కోసం ఆయన ఎంతగా శ్రమించారో తెలుసుకోవాలని, అణగారిన వర్గాల ఉన్నతి కోసం చర్చల్లో తన అభిప్రాయాన్ని ఎంత బలంగా వినిపించేవారు.ఈ తరం యువత తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆయన ఆశయాలను అవగాహన చేసుకుంటూ ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని యువతను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సి, సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ అగ్నిమాపక వారోత్సవాలు



రాజేంద్రనగర్,ఏప్రిల్14(నేటి శుభోదయ):తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్స,సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ అగ్నిమాపక వారోత్సవాలు 14-20 ఏప్రిల్.పోస్టర్ విడుదల చేసిన పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి.

## తెలంగాణ ఉద్యమకారులు సమస్యలు పరిష్కరించాలని

**తెలంగాణ తల్లికి మొర.**



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూరు మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి తమ సమస్యలు పరిష్కరించాలంటూ తెలంగాణ ఉద్యమకారులు ఫోరం ఆధ్వర్యంలో మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఆరుగ్యారెంటీలలో ఉద్యమ కారుల అంశంపై ఎందుకు చర్చలు జరపటం లేదని ప్రశ్నించారు . ఉద్యమకారులకు గుర్తింపు కోసం కమిటీ వేసే ప్రతిపాదనను కూడా ఇంతవరకు ఎందుకు తేల్చ లేదని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ తల్లి విగ్రహం ద్వారా తమ సమస్యలు తెలియజేయాలనేదే ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు. ఉద్యమకారుల హక్కుల కోసం ఈ నెల 18 న హైదరాబాద్ తార్నాక లో జరిగే సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమ కారు లందరూ హాజరై కమిటీ సూచనలు, కార్యచరణను ఈ సమావేశంలో ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. కనీసం ఈనెల చివరి నాటికి కమిటీ వేయకపోతే ఉద్యమకారుల సత్తా చాటి చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా సభ్యులు గిద్దగిరి సత్యనారాయణ, ఉద్యమ నాయకులు కొండే వెంకటేశ్వరరావు, కొవ్వూరి నాగేశ్వరరావు, మంకెన కృష్ణ , తాళ్లూరి వెంకటప్పయ్య ,కొట్టు సాంబయ్య ,ఇటికాల రాజు, మోరబోయిన కృష్ణ, బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ భావజాలమైన, సమానత్వం, ఐక్యత, ను ముందుకు తిసుకేల్లాలి



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 14 నేటి శుభోదయ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కాశిబుగ్గ చౌరస్తాలో 20వ డివిజన్ లో 135 వ డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాశిబుగ్గలోని విగ్రహానికి పూలమాలలు సమర్పించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద. ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి సర్వ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయుబ్,20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,యూత్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నల్గొండ రమేష్, కరాటే ప్రభాకర్ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి,గోరంట్ల రాజు, వెల్దండి లక్ష్మణ్ తోట హరీష్,మాత ఆంజనేయులు, పెండ్యాల కొమరయ్య, పెండ్యాల స్వరాజ్, జన్నువేణు,జన్ను రవి,తోట బాలరాజు తదితరులు నివాళులర్పించారు.అదేవిధంగా డివిజన్ లో అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించిన కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, సింగారపు చిరంజీవి,బిల్లా శివ,లడ్డు,కూరాకుల చంద్రశేఖర్, దేవనూరి రవి స్వరాజ్, కొమురయ్య, జన్ను వేణు,తోట బాలరాజు మార్త ఆంజనేయులు ప్రశాంత్,వంశీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాదరేలీ మక్తలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు:మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్



రాజేంద్రనగర్, ఏప్రిల్14(నేటి శుభోదయ):ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని మాజీ కౌన్సిలర్ అనిల్ కుమార్ తెలిపారు .మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ బాదరేలీ మక్తలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మురళి,రవి,చంద్ర స్వామి,టిలు,జైహిందర్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండలంలో వివిధ గ్రామాలలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నేటిశుభోదయ: తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

## ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు .బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు:ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడమే అంబేద్కర్ కు మనం ఇచ్చే ఘనమైన నివాళి:ఉపకులపతి అల్దాస్ జానయ్య. రాజేంద్రనగర్, ఏప్రిల్14(నేటి శుభోదయ):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు.రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి పుష్పాంజలి ఘటించారు.ఆయనతో పాటు రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్.విద్యాసాగర్,విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు,బోధన,బోధనేతర సిబ్బంది,అవుట్సోర్సింగ్ ఉద్యోగులు బిఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి,ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాలను,రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని ఈ సందర్భంగా అన్నారు.అంబేద్కర్ అందరి మనిషే కాకుండా ఆయన విశ్వ మానవుడని కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కట్టుబడి,రాజ్యాంగ స్ఫూర్తితోనే అనేక సంస్థలు పనిచేస్తున్నాయని, కుల,మత,ప్రాంతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు,ఉద్యోగులు ఆ ఫలాలను పొందుతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సిహెచ్ విద్యాసాగర్ తో పాటు,పలువురు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు,బోధన,బోధనేతర సిబ్బంది,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహన చోదకులకు రోడ్డు భద్రత పై అవగాహన ఉండాలి

**రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి**

**:-సంగారెడ్డి జిల్లా ప్రజా పాలన**

**ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా "అరైవ్ అలైవ్"**



కార్యక్రమం రెండవ రోజు (ఏప్రిల్ 14)న ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రాన్స్పోర్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని హెచ్చరించారు."అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమాలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని సమాజంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువతే బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సమాజానికి తీవ్ర నష్టం అని పేర్కొన్నారు.c హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం ప్రాణాలను కాపాడే అత్యంత ముఖ్యమైన భద్రతా చర్యలని తెలిపారు. వేగ పరిమితులు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, ఎస్పీ పారితో పంకజ్ టిపిసిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, గ్రంథాలయం చైర్మన్ అంజయ్య, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, టిటిఓ వెంకటరమణ, ఆర్టీసీ రీజినల్ మెజర్ విజయ భాస్కర్, డిప్యూటీ ఆర్ ఎం మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**: రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- ఇందిరమ్మ ఇండ్లతో అర్హులైన ప్రతి పేదవాడికి సొంతిల్లు లభ్యం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పేదల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం నగరం 59వ డివిజన్ లో 75 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు, కోటి రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్లు/సిసి డ్రైయిన్ల నిర్మాణ పనులకు ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నేడు పేదల కోసం పనిచేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పెద్దలు తినే సన్న బియ్యం పేదింటి ప్రజలు కూడా తినాలని రేషన్ ద్వారా ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత పాలకులు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయకపోతే నేడు అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. గత పాలకులకు పేదల కోసం ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదని, మన ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, మన నియోజకవర్గం పరిధిలో 3500 ఇండ్లు మంజూరు చేసామని త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మూడు నుంచి నాలుగు విడుతలు మంజూరు చేసి అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.మహిళలు ఎక్కడికైనా ప్రయాణం ఉచితంగా చేసేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, గురుకులాల్లో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలు పెంచామని, ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయ లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, మన దగ్గర ఉన్న హాస్టల్ మరమ్మత్తు కోసం మూడు కోట్లు మంజూరు చేసామని అన్నారు.59వ డివిజన్ పరిధిలో 19 కోట్ల 56 లక్షల రూపాయల వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చు పెట్టామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాకముందు ఇక్కడ కేవలం రెండు రోడ్లు మాత్రమే సిమెంట్ రోడ్లు ఉండేవని, నేడు రెండు మాత్రమే వేయాల్సింది మిగిలాయని, ఎన్ని రోడ్లు పెండింగ్ ఉన్న పూర్తి స్థాయిలో సిమెంట్ రోడ్లు వేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. పేదలకు అండగా ఉండే ప్రభుత్వం తమదని, గడిచిన కొన్ని నెలల నుంచి గత పాలకులు ప్రభుత్వంపై అనవసరపు విమర్శలు చేస్తున్నారని, ధనిక రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల పాలు చేశారని, నేటి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలని పని చేస్తుందని అన్నారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, పేద ప్రజల కొరకు కష్టపడి పని చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 59వ డివిజన్ పరిధిలో 750 మీటర్ల సిసి రోడ్డు 75 లక్షల రూపాయల వ్యయంతో వేసేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. 59వ డివిజన్ పరిధిలో గత రెండున్నర సంవత్సరాల వ్యవధిలో 10 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విలీన గ్రామాల్లో అభివృద్ధి కోసం అధిక నిధులు వ్యయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండలతహసీల్దార్ జయచందర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలో ఘనంగా నివాళులర్పించిన పుస్తకాల నర్సింగ్ రావు




రాజేంద్రనగర్, ఏప్రిల్14 (నేటి శుభోదయ) :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ చౌరస్తాలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు,కార్యదర్శి నర్సింహ్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్ హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పుస్తకాల నర్సింగ్ రావు,నర్సింహారెడ్డి మాట్లాడుతూ..రాజ్యాంగ నిర్మాత భారతదేశం లాంటి భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశానికి ఒక పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించి,మనందరికీ సమాన హక్కులు,స్వేచ్ఛను కల్పించిన మానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చట్టం ముందు అందరూ సమానమే అని ఆయన రాజ్యాంగం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారు.అజ్ఞానంపై పోరాటం"చదువుకో,పోరాడు,సంఘటితం అవ్వు" అని ఆయన ఇచ్చిన పిలుపు నేటికీ మనకు దిక్సూచి.సమాజంలో మార్పు రావాలంటే విద్య ఒక్కటే మార్గమని ఆయన బలంగా నమ్మారు.అణగారిన వర్గాల కోసం,మహిళల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది.సామాజిక సమానత్వం కేవలం రాజకీయ స్వాతంత్ర్యం వస్తే సరిపోదని,సామాజిక,ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆకాంక్షించారు.కుల,మత,వర్గ విభేదాలు లేని సమసమాజ స్థాపన కోసం ఆయన జీవితాంతం కృషి చేశారు.మనం చేయవలసిన పని అంబేద్కర్ ను కేవలం విగ్రహాలకు పూలమాలలు వేయడానికే పరిమితం చేయకూడదు.ఆయన చూపిన బాటలో నడవడం, విద్యను ఆయుధంగా మలుచుకోవడం,సామాజిక స్పృహ కలిగి ఉండటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి నేటి యువత ఆయన ఆశయాలను అర్థం చేసుకుని,ఒక బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగినప్పుడే డాక్టర్ అంబేద్కర్ కన్న కలలు సాకారమవుతాయి. అటువంటి మహనీయుని జయంతిని జరుపుకోవడం మనందరి అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు జె సదానంద గౌడ్,మధు కార్యాలయం కార్యదర్శి జి సత్యం,ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీల అభివృద్దే మా లక్ష్యం

**- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ - అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ**


**- దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ - వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: స్థానిక వైరాలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత అధ్యక్షతన, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నియోజకవర్గ పరిధిలో గల అంగనవాడి టీచర్ల అందరికీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం మరియు దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి దీటుగా తమ ప్రభుత్వం అంగనవాడిలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, నియోజకవర్గ పరిధిలోగల అంగనవాడి టీచర్లు పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య దృశ్య సరైన సమయంలో సరైన పద్ధతిలో పారదర్శకతతో కూడిన సేవలు అందించాలని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నిటిని ప్రభుత్వం త్వరలో పరిష్కరించబడతాయని, త్వరలోనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15,000 అంగనవాడి టీచర్ల ఉద్యోగ భర్తీకై నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని, వైరా నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏదైనా అంగనవాడి కేంద్రం అద్దె భవనాలలో నడుస్తున్నట్లయితే తన నిధుల ద్వారా శాశ్వత పరిష్కారంలో మార్గంగా పక్కా భవనాలు నిర్మించడం జరుగుతుందని దానికి అనుగుణంగా ఇప్పటికే అద్దె భవనాలలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలను గుర్తించి ఒక నివేదిక తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందించడం జరిగిందని, త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన బిల్డింగ్ నిర్మాణాలు చేపడతామని అంగన్వాడీ టీచర్లకు హామీ ఇచ్చారు. అదేవిధంగా గతంలో టీచర్లు రాతపూర్వకంగా 16 రిజిస్టర్లలో తమ కేంద్రంలో నమోదైన లబ్ధిదారుల యొక్క వివరాలు వారికి అందిస్తున్న సేవలు లిఖితపూర్వకంగా రాయాల్సి ఉండగా మన ప్రభుత్వం దానికి స్వస్తి పలుకుతూ కాలానుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగిందని, తద్వారా ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ రమ్మని విధి నిర్వహణ ఒక బాధ్యతగా కాకుండా సేవా రూపంలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చిన లబ్ధిదారులకు అందజేసినట్లయితే తమ జన్మ ధన్యం అవుతుందని, నియోజకవర్గ పరిధిలో గల అంగనవాడి టీచర్లు క్షేత్రస్థాయిలో క్యాటగిరిల వారీగా పౌష్టికాహారం అందజేస్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం అవుతున్నారని కొనియాడారు. వైరా నియోజకవర్గ పరిధిలో అతి తీవ్ర పోషణ లోపం, తీవ్ర పోషణ లోపం, పోషణ లోపం లేకుండా సరైన సమయంలో సరైన విధంగా పౌష్టికారము అందజేసి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే కాకుండా, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా పూర్వ ప్రాథమిక విద్యా అందజేసినట్లయితే మెరుగైన ఫలితాలు రాబట్ట వచ్చు అని, ఎప్పటికప్పుడు అంగన్వాడి కేంద్రాల పరిశుభ్రతతో పాటు ఆటపాటలతో చదువుకునే విధంగా అహలోదకరమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ యొక్క స్మార్ట్ ఫోన్ ను సరైన పద్ధతిలో సక్రమంగా వినియోగించుకోవాలని ఎప్పటికప్పుడు లబ్ధిదారుల హాజరు శాతం, అందిస్తున్నటువంటి సేవలు అందులో పొందుపరుస్తూ ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి అధికారులకు నివేదిక అందజేసి పోషణ లోప రహిత నియోజకవర్గంగా జిల్లాలోని ముందుండాలని కోరారు.అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, వారిలో మనోధైర్యం ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు సాధారణ ప్రజానీకానికి దీటుగా వారికి సమాజంలో మంచి గుర్తింపు రావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఖజానాలో తక్కువ మొత్తం ఉన్నప్పటికీ దివ్యాంగుల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా వారి అవసరాలకు వారి ఆర్థికంగా , వ్యాపార రంగాలలో, విద్యారంగాలలో, ముందంజలో ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు, ల్యాప్టాప్స్, స్కూటీలు ( త్రి చక్ర వాహనాలు), ఆధునికా బ్యాటరీ వీల్ చైర్స్ ,బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్ అందజేయడం జరుగుతుందని, ఈరోజు నియోజకవర్గానికి (13) స్కూటీలు, (2) లాప్ టాప్ లు, (3) ట్యాబు లు, (1) స్మార్ట్ 5+ ఫోన్ మంజూరు చేసి వికలాంగుల పక్షపాతిగా నిలిచిన జిల్లా సంక్షేమ అధికారిణి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిడిపివోలు దయామని, కమల ప్రియ, బాల త్రిపుర సుందరి, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు , మండల అధికారులు, సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

**రింగ్ రోడ్ సెంటర్లో బాబాసాహెబ్ విగ్రహ ప్రతిష్టకు అంకురార్పణ**



అశ్వారావుపేట ఏప్రిల్ 14 (నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అశ్వారావుపేట పట్టణంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక రింగ్ రోడ్ సెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ముఖ్యంగా రింగ్ రోడ్ సెంటర్లో త్వరలో ఏర్పాటు చేయబోయే డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ స్థలంలో ఈ జయంతి ఉత్సవాలను నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగరాజు గారు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశంలోని పీడిత, వెనుకబడిన వర్గాలందరికీ ఆశాజ్యోతి అని నిర్వాహకులు కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని తెలిపారు. రింగ్ రోడ్ సెంటర్లో త్వరలోనే అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూసి పాండు రంగా, అల్లాడి వెంకట రామారావు, ముల్లగిరి కృష్ణ, గుర్రాల శ్రీను, ముప్పిడి సుధాకర్, నార్లపాటి శ్రీను, నంద్రు రమేష్ బాబు, నెహ్రూ, గుమ్మల గోపి, కోట శ్రీను, నూనె హనుమంతరావులతో పాటు వివిధ సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో

## అశ్వారావుపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**7వ వార్డు కౌన్సిలర్ కొల్లి రవికిరణ్ ఆధ్వర్యంలో నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు**



అశ్వారావుపేట ఏప్రిల్ 14 (నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు అశ్వారావుపేట మున్సిపాలిటీలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. మున్సిపాలిటీలోని 7వ వార్డు కౌన్సిలర్ కొల్లి రవికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పలువురు రాజకీయ ప్రముఖులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొల్లి రవికిరణ్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాసాని పద్మ, చంద్రమోహన్ దంపతులు, టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ, 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఉదయజ్యోతి, సీనియర్ నాయకులు జూపల్లి రమణారావు, వగ్గెల పూజ, జ్యోత్స్నబాయి, భుక్య ప్రసాద్, శెట్టిపల్లి రఘురాం, కోటగిరి కిషోర్, జుజ్జురపు శ్రీరామ్మూర్తి, ఆరేపల్లి గోవింద్, జీవనరావు, మోటూరి మోహన్, నాని, టీడీపి నాయకులు అంకోలు వెంకటేశ్వరరావు, రమాదేవి మందపాటి, వజ్రమ్మ, గంగాధర్, విష్ణు, శివ, అప్పారావు, నార్లపాటి చిన్నబ్బాయి, ఎండి ఆసిఫ్, నందికోల వెంకన్న, ధర్మారావు, రామారావు, అల్లాడి ప్రదీప్, బుడుపుటి సాయి, నందికోల సంతోష్, రాజమోహన్ రెడ్డి, ఆరేపల్లి రాంబాబు, ఎండి రెహానా బేగం, సాదు జోష్నా భాయ్, చరణ్, కాసిం, జక్కుల రాంబాబు, నందికోల కాంతారావు, నార్లపాటి శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అశ్వారావుపేట బిఆర్ఎస్ శ్రేణులు, అంబేద్కర్ అభిమానులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

**..ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**దమ్మపేటలో ఘనంగా బాబాసాహెబ్ 135వ జయంతి వేడుకలు**

అశ్వారావుపేట ఏప్రిల్ 14 (నేటి శుభోదయ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం



సామాజిక న్యాయం, సమానత్వం మరియు రాజ్యాంగ పరిరక్షణ అనే మహత్తర విలువలను దేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కొనియాడారు. మంగళవారం దమ్మపేట మండల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు నేటి ఆధునిక సమాజానికి దిక్సూచి వంటివని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడుస్తూ విద్య, సమాన హక్కులు, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. వివక్ష లేని సమాజ నిర్మాణమే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. ఈ వేడుకల్లో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగపతి, సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి. ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ వర్గాల ప్రజలు, అంబేద్కర్ అభిమానులు బాబాసాహెబ్ నామస్మరణతో దమ్మపేట వీధులను మార్మోగించారు.

## చలివేంద్రం ప్రారంభించిన చైర్ పర్సన్



అశ్వారావుపేట ఏప్రిల్ 14 (నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరి ధిలోని పలు ప్రాంతాలలో చైర్ పర్సన్ జూపల్లి శశికళ చేతుల మీదుగా మంగళవారం చలివేంద్రా లను ప్రారంభించారు. పట్నంలోని రింగ్ రోడ్డు సెంటర్లో మరియు పోలీ స్ స్టేషన్ వద్ద చలివేంద్రాలలో ప్రా రంభించారు. ఈ సందర్భంగా చైర్ప ర్సన్ మాట్లాడుతూ ఎండలు మం డుతున్నడంతో ప్రజలు ఉదయం సాయంత్రం వేళలోనే తమ పను లను ముగించుకోవాలని సూచిం చారు. ఎండల సమయంలో బయ టికి రావాల్సి వస్తే తగిన రక్షణ కవ చాలను ధరించి రాగలరని వివరిం చారు. ఈ కార్యక్రమంలో కమిషన ర్ బి నాగరాజుతో పాటు మున్సిప ల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నా .

## ఘనంగా బీ ఆర్ అంబేద్కర్ ఖ 135వ జయంతి వేడుకలు

పీర్జాదిగూడ,నేటిశుభోదయ:భారత రాజ్యాంగ రూపకర్త, మహనీయుడు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి,బండి శ్రీరాములు గౌడ్,బండి సతీష్ గౌడ్,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్. వి ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ తుంగతుర్తి రవి గణేష్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సామాజిక అసమానతలు, అణచివేతలతో బాధపడుతున్న వర్గాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ఆయన జీవితాంతం పోరాటం చేసినగొప్ప మహానుభావుడని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూపకర్తగా ఆయన దేశానికి ఇచ్చిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని చెప్పారు.పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ విద్యనే ఆయుధంగా తీసుకుని సమాజంలో మార్పు తీసుకురావాలని చెప్పిన సందేశం నేటికీ ఎంతో న వారు అన్నారు. "శిక్షణ పొందండి, సంఘటితంగా ఉండండి, పోరాడండి" అనే ఆయన నినాదం ప్రతి యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.సమానత్వం, సామాజిక న్యాయం, మహిళల సాధికారత, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఆయా కమిటీల అధ్యక్షులు, మహిళలు యూత్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**మండల పరిధిలో గల దురదపాడు గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి జరిపారు దురదపాడు గ్రామ శివారులో పేకాడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి పేకాట స్థావరం పై దాడి చేశారు పేకాట ఆడుతున్న వారి నుంచి 7400 నగదు, ఐదు మోటర్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నారు పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరు పరారీలో అవ్వగా ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు**

## ప్రపంచ మేధావి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనిస్తే రాబోవు తరంలో అందరి జీవితాల్లో వెలుగులు:ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**దేశంలోని పేదల జీవితాలను మార్చడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్:పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.**



రాజేంద్రనగర్,ఏప్రిల్14(నేటి శుభోదయ):ప్రపంచ మేధావి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనిస్తే రాబోవు తరంలో అందరి జీవితాల్లో వెలుగులు వీరి జిమ్ముతాయని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.మంగళవారం రాజేంద్రనగర్ జై బీమ్ జై రామ్ ఉత్సవల కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించిన దానికి ముచ్చులుగా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్, మాజీ కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి,అర్చన జయప్రకాష్,కోరని దయానంద్,గుంటి సురేష్, పలుగు చెరువు మహేష్,పలుగు చెరువు మహేందర్,జహీరుద్దీన్,ధనుంజయ్,సదాలక్ష్మి,కోలన్ సుభాష్ రెడ్డి,ముఖ్యంగా విచ్చేశారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్,హైదర్ గూడ,కాటేదాన్ డివిజన్ పలు ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రజలందరికీ డా.బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి శుభాకాంక్షలు తెలిపిన కార్తీక్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..సమాజంలోని అసమానతలను తొలగించి,అణగారిన వర్గాల



అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాటేదాన్ డివిజన్ పరిధిలోనీ దళిత బస్తీలో జగదీష్ ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కటేదన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,కొంపల్లి జగదీష్,సింహాద్రి,జె సునీల్,అశోక్ కుమార్,వెంకటరమణ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..బాబాసాహెబ్ చూపిన బాటలో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జై బీమ్ జై రామ్ ఉత్సవల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కోయిల జీవన్ దాస్,అధ్యక్షులు దాసరి రమేష్,వైస్ ఛైర్మెన్ నందిగామ నర్సింహ,కార్యదర్శి మంగళవారం శ్రీనివాస్,కోశాధికారి పలుగు చెరువు మహేందర్,ఉప కోశాధికారి ఎడ్లకడి చంద్రశేఖర్,దేశాల భూపాల్,అర్చన జైప్రకాష్,సుభాష్ రెడ్డి,సదాలక్ష్మి,ధర్మ రెడ్డి,శ్రీరామ్ రెడ్డి,జె చిత్తారి,సిహెచ్ నరేందర్,నరేష్ యాదవ్,గుమ్మడి కుమార్,తిరుపతి రెడ్డి,యాదయ్య,జహీర్ ఖాన్,అక్కెం రాఘవేందర్ యాదవ్,రాజేష్ యాదవ్,ఎడ్లకడి సూర్యం,చిరంజీవి,కృష్ణ ముదిరాజ్,రవీందర్ యాదవ్,నరేష్,స్థానిక వివిధ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్...**

అమరావతి ఏప్రిల్ 14.(నేటి శుభోదయం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఒక్క సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, అందరికీ కావలసిన వ్యక్తిని సమాజంలో అసమానతలు తొలగించడానికి ఎంతగానో కృషి చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా ఆయన్ని స్మరించుకోవడం గౌరవించుకోవడం అంటే ఆ వ్యక్తి సమాజానికి, దేశానికి చేసినటువంటి మంచి ఆయన వల్ల ఈ దేశం ఎంత ముందుకు వెళ్ళిందో ఆయన్ని నిరంతరం కూడా మనం గుర్తు చేసుకోవడం మన కర్తవ్యమని ఆయన అన్నారు. నిజంగా కష్టపడి చదువుకొని ఒక ఉన్నత స్థాయికి చేరుకుని ప్రపంచంలోనే జనాభాపరంగా పెద్ద దేశం మరి భారతదేశం ఒక దేశం కాదు ఒక ఖండం అంటే వివిధ మతాలు, వివిధ సంస్కృతులు, వివిధ కులాలు, వివిధ జాతులు ఉన్నటువంటి దేశం. ఏ దేశానికైనా రాజ్యాంగం రాయటం సులభం. కానీ మన దేశానికి రాజ్యాంగం రాయటం అంటే ఆయన మరి ఎంత కష్టప అంబేద్కర్ ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదనీ భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ అంబేద్కర్ వారసులుగానే మనమందరం కూడా గుర్తు పెట్టుకోవాలని ఆయన అన్నారు ఈ స్థాయికి మనమందరం రాగలిగామంటే వారిచ్చినటువంటి భాగ్యమేని పాతర్ల రమేష్ అన్నారు

## ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా దేశపరిపాలన జరగడం ప్రజలందరి అదృష్టం

**-తెలుగుదేశం పార్టీ యువనాయకుడు బోడే వెంకట్రామ్**

పెనమలూరు, ఏప్రిల్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి గా దేశా పరిపాలన జరగడం ప్రజలందరి అదృష్టమని తెలుగుదేశం పార్టీ యువనాయకుడు బోడె వెంకట్రామ్ అన్నారు. మంగళవారం పెనమలూరు మండలం స్వయం కృషి అంబేద్కర్ యువజన కమిటీ. గంగూరు ఉప్పులేటి ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా కూటమి నేతల ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి మజ్జిగ పంపిణీ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తనయుడు బోడే వెంకట్రామ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి,భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ , భారతదేశంలో అన్ని వర్గాల ప్రజల జీవన విధానంలో మెరుగైన మార్పులకు,ఆర్థిక సామాజిక,సమానత్వానికి కృషి చేయడానికి అనుకూలంగా రాజ్యంగా రూపకల్పన చేసి భారత దేశ పరిపాలనకు దశ దిశ కల్పించిన మేధావి స్ఫూర్తితో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.జాతి ముఖ్యమా,దేశం ముఖ్యమా అంటే దేశ ప్రయోజనాలే ప్రథమం అన్న బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత క్రమశిక్షణతో భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్యారి లతీఫ్ ఎండీ పర్వీన్ సుల్తానా కోయ ఆనంద ప్రసాదు సంఘీపు రంగారావు వెలగపూడి శంకర్ బాబు యార్లగడ్డ సుచిత్ర మేడసాని రత్నకుమారి అబ్దుల్ గౌస్ అబ్దుల్ సలాం నందేటి కోటయ్య జయరాజు రెంటపల్లి శివ కూటమి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అసమానతలు, కులవివక్షలను రూపుమాపి సమానహక్కులు కల్పించిన వ్యక్తి అంబేద్కర్

**-రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్, యువనాయకుడు బోడె వెంకట్రామ్**

పెనమలూరు, ఏప్రిల్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సమాజంలో అసమానతలను, కులవివక్షలను రూపుమాపి, ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమాన హక్కులను కల్పించిన దార్శనికుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని శొంఠి శివరామ ప్రసాద్ అన్నారు. మంగళవారం తడిగడప మున్సిపాలిటీ పరిధిలోని యనమలకుదురులో మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ కుమారుడు యువ నాయకులు బోడె వెంకట్రామ్, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించు కునికొని దళితులు,అణగారిన వర్గాల వారు కూడా చట్ట సభలలో ఎన్నికయ్యారు అది అంటే అంబేద్కర్ కృషి ఫలితమే మన దేశంలో అత్యున్నతమైన పదవి - "రాష్ట్రపతిగా" ఒక దళిత మహిళ నియమించబడ్డారంటే అది మహనీయులు అంబేద్కర్ చలవే ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత విద్యలో బాగా రాణించి ఉన్నతమైన శిఖరాలు అధిరోహించి రాబోయే తరాలకు ఆదర్శప్రాయంగా ఉండాలని పిలుపునిచ్చారు. తాడిగడప యనమలకుదురు గ్రామంలో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళులర్పించి అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసి. మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు కుమారుడు యువ నాయకులు బోడె వెంకటరామ్ రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్ రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వెలగపూడి శంకర్ బాబు పెనమలూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్ ఏ కుల విజయేంద్ర తుమ్మల రామ్ కుమార్. రాజబాబు చంటి ఎం విశ్వ. మొక్కపాటి శ్రీనివాస్ బలగం నాగరాజు జన్ను నాగరాజు దాసరి జగన్మోహన్రావు కళ్యాణపు శ్రీనివాసరావు షేక్ సలీం షేక్ అన్వర్ బుక్య రాజా బుంగ బాలస్వామి ఎడ్లపల్లి సురేష్ యార్లగడ్డ సుచిత్ర పండుల రజిని మేడసాని రత్నకుమారి చిరావూరి శేషు సిరిగిరి మధు వడ్డే జీవ పత్తిపాటి వెంకటేష్ దివి ఉమా బలగం కొండ తాడిశెట్టి ప్రసాద్ ఎస్సీ సెల్ కానూరు శేఖర్ రమేష్ అభిమానులు, సీనియర్ నాయకులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజేష్ నాయుడు అంతిమ యాత్రలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి

నంద్యాల, నేటి శుభోదయ ::: టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి వద్ద 20 ఏళ్లు పి ఏ గా పనిచేస్తూ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోయ. రాజేష్ నాయుడు అంతిమ యాత్రలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు. సి. బెళగల్ మండలం బురాన్ దొడ్డి గ్రామంలో మంగళవారం సాయంత్రం రాజేష్ నాయుడు దహన సంస్కారం జరిగింది. తనకు, తన కుటుంబానికి నాయుడు చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ వందలాది మందితో కలిసి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అంతిమ సంస్కారం లో పాల్గొన్నారు. రాజేష్ నాయుడు కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆ కుటుంబానికి మనో ధైర్యం చెప్పారు. బైరెడ్డి వెంట మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, రాయలసీమ విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు సీమ కృష్ణ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సాధనకు నిస్వార్ధంగా కృషి చేద్దాం

**వైయస్సార్సీపి నాయకుల ఆధ్వర్యంలో**

సోమవారం జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా కారంపూడి పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్సార్సీపి నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులువైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొంగర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేద్దాం అని, ఆనాటి గొప్ప మనసున్న వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఈనాటి తరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన అన్నారువైయస్ రాజశేఖర్ రెడ్డి గారు కూడా బడుగు, బలహీన వర్గాల ఆర్థిక అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, భారత దేశంలో రాజ్యంగా బద్ధ పదవులకు దళితులకు ప్రాధాన్యత ఇచ్చారు అని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చిలుకూరి చంద్రారెడ్డి , సీనియర్ నాయకులు కొంగర సుబ్రహ్మణ్యం , మాజీ ఎంపీపీ బొమ్మన ఆల్లయ్య , షేక్ షఫీ మాజీ జెడ్పిటిసి,షేక్ అక్బర్ , కొమ్ము చంద్రశేఖర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరియు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు , దళిత సంఘ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ చేసిన అపారమైన సేవలు సర్వత్రా ఆదర్శప్రాయం, సమానత్వం, న్యాయ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ ఆయన సిద్ధాంతాలను అనుసరించాలి

**- రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ..**

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కోటి కేశవరం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతిని దేశవ్యాప్తంగా 'సమానత్వ దినోత్సవం' గా జరుపుకుంటారని తెలిపారు. సామాజిక న్యాయం, మహిళా హక్కులు, కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన అపారమైన సేవలు సర్వత్రా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపన కోసం ప్రతి ఒక్కరూ అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం ముగింపులో 'జై భీమ్' నినాదాలతో వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి, కోర్పు నరేంద్ర కుమార్, అడపా సుధీర్ కుమార్, మూడే కామేష్, గూడాల పెద్ద చెన్నయ్య, మహంకాళి, అంబేద్కర్ యూత్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

**పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్**

నేటి శుభోదయ 14 ఏప్రిల్ పల్నాడు జిల్లా నరసరావుపేట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరూ వాడని,స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త రాజకీయ నాయకుడు ఈ దేశం తొలి న్యాయశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. మంగళవారం సాంఘిక సంక్షేమ శాఖ పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యంలో నరసరావుపేటలోని జిల్లా కలెక్టరేట్ గుర్రం జాషువా మీటింగ్ హాల్ నందు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్ల (ఐఏఎస్))అధ్యక్షతన జరిగిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలులలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం,దళితులు అట్టడుగు వర్గాల హక్కుల కోసం,వారి అభ్యున్నత కోసం, సామాజిక సమానత్వం, మహిళల సాధికారత కోసం జీవితాంతం పోరాటం చేసిన వ్యక్తి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా గడియార స్తంభం సెంటర్లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ కృతికా శుక్ల, అధికారులు ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అక్కడి నుండి విద్యార్థులతో కలిసి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్లోని గుర్రం జాషువా మీటింగ్ హాల్ నందు ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి అయినటువంటి. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందు బాబు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల బిక్షం కలెక్టర్ కృతికా శుక్లతో కలసి జ్యోతి ప్రజ్వలన తెలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలను వారు కొనియాడారు. పల్నాడు జిల్లా డివిఎంసి సభ్యులు,దళిత ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు పలు సమస్యలను కలెక్టర్ మరియు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు.కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సోషల్ వెల్ఫేర్ డిడి, ప్రభుత్వ అధికారులు, మహిళలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి

చింతూరు డివిజన్ నేటి శుభోదయ:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం మరియు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త మరియు ప్రథమ న్యాయ శాఖమంత్రి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్య ద్వారానే సాధికారత సాధ్యమని ఆయన నమ్మిన సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు."చదువుకో, సంఘటితమవ్వు, పోరాడు" అనే అంబేద్కర్ పిలుపును విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం. శేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యంగా యువత ఆయన బాటలో పయనించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్ అధ్యాపకులు డాక్టర్ వై.పద్మ, డాక్టర్ కె.శకుంతల, ఎస్. అప్పనమ్మ,జి. హారతి, కె.శైలజ, ఆర్.మౌనిక,బి. శ్రీనివాసరావు,ఎన్.ఆనంద్, కె.లక్ష్మీ ప్రసన్నకుమారి,ఆర్.కిరణ్మయి, కె.కీర్తి మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి

చింతూరు డివిజన్ నేటి శుభోదయ:భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, సమాజ ఉద్ధారకుడు అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మహోత్సవ వేడుకలు చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లాడే శ్రీనివాసరావు నాయకత్వంలో చింతూరు ప్రధాన కూడలి వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గ్రహణ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించడం జరిగింది. ఈ జయంతి వేడుకలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ ముఖ్య అతిథులు హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని, ఆయన యొక్క అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేయాలని ఆయన సూచించారు. అనంతరం సిఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ఆయన సమాజ స్థితిగతులను ముందుగానే వహించి రాజ్యాంగంలో అనేక హక్కులు చట్టాలు పొందుపరిచారని, అందువలనే బలహీన వర్గాల వారికీ కూడా అన్ని రకాల రిజర్వేషన్ కల్పించబడ్డాయని ఈ సందర్భంగా కొనియాడారు. ఎస్సై సంతోష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులు చట్టాల గురించి ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకొని రాజ్యాంగం పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఈ జయంతి వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంక్షేమ సంఘం అధ్యక్షులు మెల్లం నాగేంద్ర, కార్యదర్శి సుదర్శన్ కుమార్, మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, సంఘం గౌరవ అధ్యక్షులు గుబ్బల ఆనంద్, నక్క విజయరత్నం,ట్రెజరర్ నక్క రజనీ కుమార్, సంఘ సలహాదారులు చదలవాడ కృపాకర్, గ్రామీణ వైద్యులు సాగర్, మహిళ అధ్యక్షురాలు వసంత, ఉపాధ్యక్షురాలు నాగమణి, కోమలి, జీవరత్నం, దాసరి సత్యేంద్ర కుమార్, సురేష్, కట్ట శ్రీనివాస్, గంటల మహేష్,కిరణ్, పసుపులేటి సూరి,ప్రముఖ నాటు మందుల వైద్యుడు జమాల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లామర్ క్వీన్ శోభితడ ఎల్ కవర్‌పై కొత్త స్టైల్‌తో సందడి!




గ్లోబల్ బ్యూటీ శోభిత ధూళిపాళ్ల మరోసారి ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వేదికపై తన ముద్ర వేసింది. ప్రతిష్టాత్మకమైన 'ఎల్' (జురాజు) మ్యాగజైన్ 'ది ఆర్ట్ ఇష్యూ' కోసం కవర్ స్టార్‌గా మారి అందరి దృష్టిని ఆకర్షించింది. తనదైన స్టైల్, గ్రేస్ మరియు అదిరిపోయే యాటిట్యూడ్‌తో శోభిత చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, తన ఆలోచనలతో కూడా మెప్పిస్తున్న ఈ బ్యూటీ గురించి మరిన్ని విశేషాలు ఇప్పుడు చూద్దాం. మ్యాగజైన్ కవర్‌పై మెరుపులు: ఫ్యాషన్ ప్రపంచంలో ఎల్ మ్యాగజైన్ కవర్‌పై కనిపించడం అంటే సామాన్యమైన విషయం కాదు. శోభిత ధూళిపాళ్ల తన అద్భుతమైన పర్సనాలిటీతో ఆ అవకాశాన్ని దక్కించుకుంది. ఈ షూట్‌లో ఆమె ధరించిన అవుట్‌ఫిట్స్, ఆమె ఇచ్చిన పోజులు చాలా ఆర్టిస్టిక్‌గా ఉన్నాయి. కేవలం నటనతోనే కాకుండా, ఫ్యాషన్ సెన్స్‌తో కూడా శోభిత తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుందని ఈ కవర్ పేజీ చూస్తే అర్థమవుతోంది. ఆమె కళ్లలో ఉన్న తీక్షణత, ధరించిన హై-స్లిట్ డ్రెస్ ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ూశ్రీంశీ =ఘుఁ - ఆ హీరోయిన్ దృష్టిలో తమ్ముడే అత్యుత్తమ నటుడు! నటనలో తనదైన ముద్ర: శోభిత కేవలం గ్లామర్ డాల్‌గా మిగిలిపోవడానికి ఇష్టపడదు. ఆమె ఎంచుకునే పాత్రలు చాలా లోతుగా, ఆలోచింపజేసేలా ఉంటాయి. "మహిళలు విభిన్నమైన మనస్తత్వాలను కలిగి ఉన్నప్పుడే వారు చాలా ఆసక్తికరంగా కనిపిస్తారు" అని ఆమె ఈ ఇంటర్వ్యూలో తెలిపింది. అంటే కేవలం తెరపై కనిపించడం కోసమే కాకుండా, పాత్రలో లీనమై నటించడం తన నైజమని ఆమె చెప్పుకొచ్చింది. 'మేడ్ ఇన్ హెవెన్', 'గూఢచారి', 'మేజర్' వంటి చిత్రాలు ఆమె నటనలోని వైవిధ్యాన్ని ఇప్పటికే చాటిచెప్పాయి. ఈ షూట్ థీమ్ 'ఆర్ట్' కావడంతో, శోభిత తనలోని కళాత్మక కోణాన్ని ఆవిష్కరించింది. తన జీవితంలో క్యూరియాసిటీ అనేది తనను ముందుకు నడిపించే దారి అని ఆమె తెలిపింది. సినిమా అయినా, ఫ్యాషన్ అయినా అందులో కొత్తదనాన్ని వెతకడం



ఆమెకు అలవాటు. ఫ్యాషన్ అనేది కేవలం బట్టలు వేసుకోవడం మాత్రమే కాదని, అది ఒక రకమైన భావ వ్యక్తీకరణ అని ఆమె నమ్ముతుంది. అందుకే ఆమె ఫోటోషూట్‌లు ఎప్పుడూ రొటీన్‌కు భిన్నంగా, చాలా స్పెషల్‌గా ఉంటాయి. సోషల్ మీడియాలో వైరల్ ఫోటోలు: శోభిత ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్దిసేపటికే అభిమానుల నుంచి భారీ స్పందన లభించింది. ఇక ముఖ్యంగా అక్కినేని నాగచైతన్యతో పెళ్లి తర్వాత ఆమెకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కోసం నెటిజన్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి పవర్‌ఫుల్ ఫోటోషూట్‌తో రావడం ఆమె ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ అని చెప్పాలి. కేవలం మన దేశంలోనే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో శోభిత క్రేజ్ పెరుగుతోందనడానికి ఈ ఎల్ మ్యాగజైన్ కవర్ ఒక నిదర్శనం.





# సీతమ్మ ఎగ్జిట్ తో యామీ గౌతమ్ సీన్లోకి!



బాలీవుడ్ డైరెక్టర్ ఆనంద్ ఎల్ . రాయ్ ధనుష్, కృతి సనన్ జంటగా 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. - ఆత్రాంగిరే - తర్వాత ధనుష్ తో ఆనంద్ తెరక్కిస్తోన్న మరో చిత్రం కావడంతో? ఈరేంజ్ బజ్ క్రియేట్ అవుతోంది. - గుడ్ లక్ జెర్రీ -, -% రక్షాబంధన్ - లాంటి సినిమాల వైఫల్యం తర్వాత ఆనంద్ ఎల్ . రాయ్ నుంచి రిలీజ్ అవుతోన్న చిత్రమిది. దీంతో ఈ సినిమాతో ఎలాగైనా కంబ్యాక్ అవ్వాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టే మార్కెట్లో బజ్ నెలకొంది. కాగా ఈ సినిమా సెట్స్ ఉండగానే ఆనంద్ మరో ప్రాజెక్ట్ కూడా సెట్ చేస్తున్నారు. - నయి నవేలీ - అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హారర్ కామెడీ కథగా తెలుస్తోంది. ఇందులో హీరోయిన్ గా కృతిసనన్ ఎంపికైంది. తేరే ఇష్క్ మే%-%లో కృతి పెర్ఫార్మెన్స్ చూసి మరోసారి హీరోయిన్ ఛాన్స్ తనకే ఇచ్చాడు ఆనంద్. అయితే ఇప్పుడా ప్రాజెక్ట్ నుంచి కృతిసనన్ అనూహ్యంగా తప్పుకుంది. ఆమె ఎందుకు ఎగ్జిట్ అయిందన్నది తెలియదు గానీ ..మరో ఆలోచన లేకుండా రాయ్ అదే పాత్రకు యామీ గౌతమ్ ని ఎంపిక చేసారు. కృతి కంటే ఇప్పుడా పాత్రకు యామీ పర్ఫెక్ట్ గా సూటవుతుందని చిత్ర వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో కృతిసనన్- ఆనంద్ ఎల్ రాయ్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ ఏవైనా తలెత్తాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి అసలు కారణం ఏంటి? అన్నది తెలియాలి. ఈ ఏడాది చివరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని రాయ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఇంతలోనే కృతి సనన్ తప్పుకోవడం..ఆమె స్థానంలోకి యామీ గౌతమ్ రావడం అంతా వేగంగా జరిగిపోయాయి. ప్రస్తుతం యామీ సక్సెస్ పరంగా మంచి స్వింగ్ లో ఉంది. %-%ఆర్టికల్ 370%-, -%ఓఎమ్ జీ 2%-% లాంటి శక్తివంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిం చింది. త్వరలో - హక్ - అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇంతలోనే ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది.


# పూరీ 'స్లమ్ డాగ్'.. రిలీజ్ కు ఇబ్బందులు తప్పవా?




స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం ప్రస్తుతం టాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న ఆ సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా కనిపించనున్నారు. కీలక పాత్రల్లో టబు, దునియా విజయ్ కుమార్ నటిస్తున్నారు. రీసెంట్ గా ఆ మూవీకి స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్ అనే టైటిల్ ను ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. జనవరిలో విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ టైటిల్ ను రివీల్ చేస్తూ.. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తి పెంచింది. పోస్టర్ లో ఆయన బిచ్చగాడి గెటప్ లో కనిపిస్తూ.. చేతిలో రక్తంతో తడిసిన కత్తి పట్టుకుని పవర్ ఫుల్ లుక్ లో మెప్పించారు. చుట్టూ చెల్లాచెదురుగా పడి ఉన్న డబ్బు కట్టలు కథలోని ఇంటెన్సిటీ సూచిస్తున్నాయి. సినిమాను పూరీ కనెక్ట్స్ బ్యానర్ పై పూరీ జగన్నాథ్ తో కలిసి చార్మీ కౌర్ నిర్మిస్తున్నారు. జేబీ మోషన్ పిక్చర్స్ తరపున జేబీ నారాయణరావు నిర్మాణంలో భాగమయ్యారు. సంగీతాన్ని హర్షవర్ధన్ రామేశ్వర్ అందిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో చిత్రాన్ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే.. షూటింగ్ ను కేవలం ఐదు నెలల్లో పూర్తి చేశారు. అయితే సినిమా విడుదలకు ముందు కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన గత చిత్రం లైగర్ చుట్టూ ఉన్న ఆర్థిక వివాదాలే. ఆ సినిమా వల్ల కొంతమంది డిస్ట్రిబ్యూటర్లకు నష్టాలు వచ్చాయని, వారికి చెల్లించాల్సిన బకాయిలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని టాక్ ఉంది. ఇక తర్వాత వచ్చిన డబుల్ ఇస్మార్ట్ సినిమా సమయంలో, బకాయిల్లో కొంత మొత్తం చెల్లించి, మిగిలిన దాన్ని సినిమా విడుదల తర్వాత చెల్లిస్తానని పూరీ మాటిచ్చారని సమాచారం. అయితే ఆ హామీ పూర్తిగా నిలబెట్టుకోలేదని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. దీంతో కొందరు పంపిణీదారులు బకాయిలు క్లియర్ అయ్యేవరకు పూరీ జగన్నాథ్ సినిమాలు రిలీజ్ చేయనివ్వకూడదని వారు నిర్ణయించుకున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇదే కారణంగా గతంలో విడుదలకు సిద్ధమైన పోకిరి రీ రిలీజ్ నిలిచిపోయిందని సమాచారం.



ఇలాంటి పరిస్థితుల్లో స్లమ్ డాగ్ సినిమా విడుదల సమయంలో ఏం జరుగతుందోన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. సినిమా షూటింగ్ పూర్తి అయినప్పటికీ, ఫైనాన్షియల్ క్లియరెన్స్ లేకపోతే రిలీజ్ ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్. ఏదేమైనా కంటెంట్ పరంగా ఆసక్తి రేకెత్తిస్తున్న ఆ సినిమా,, విడుదల సమయంలో ఆర్థిక సమస్యలను ఎలా అధిగమిస్తుందన్నది చూడాల్సి ఉంది. ప్రేక్షకులు మాత్రం విజయ్ సేతుపతి- పూరీ జగన్నాథ్ కాంబినేషన్ పై మంచి అంచనాలు పెట్టుకున్నారు.




# చీరకట్టుతో చెమటలు పట్టిస్తున్న బేబమ్మ.. ఇంత సోయగాన్ని ఎలా మిస్ అయ్యాం?

కన్నడ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న కృతి శెట్టి తొలిసారి.. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సన దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమాలో బేబమ్మ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది కృతి శెట్టి. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా, కృతి శెట్టి హీరోయిన్గా వచ్చిన ఈ సినిమా అతి తక్కువ సమయంలోనే 100కోట్ల క్లబ్లో చేరి సంచలనం సృష్టించింది. ఇద్దరికీ ఇది తొలి చిత్రమైనా.. తమ నటనతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్నారు. ఈ సినిమా తర్వాత నానితో శ్యామ్ సింగరాయ్, నాగచైతన్యతో బంగార్రాజు వంటి చిత్రాలు చేసి హ్యాట్రిక్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన మొదట్లోనే హ్యాట్రిక్ అందుకున్న హీరోయిన్గా కూడా రికార్డు సృష్టించింది కృతి శెట్టి. ఆ తర్వాత పలు సినిమాలలో అవకాశాలు లభించాయి. కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయింది. అందులో భాగంగానే వరుస పరాజయాలు తలుపు తట్టడంతో కొంతకాలం ఇండస్ట్రీకి కూడా దూరమైంది ఇప్పుడిప్పుడే మళ్లీ తనను తాను కం బ్యాక్ చేసుకోవాలని చూస్తున్న కృతి శెట్టి.. ఇటు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను అలరిస్తోంది. మొదట్లో పద్ధతిగా కనిపించి, ఆ తర్వాత గ్లామర్ డోస్ పెంచిన ఈమె తన అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈసారి ఏకంగా చీరకట్టుతోనే చూసే ఆడియన్స్ కు చెమటలు పట్టించేసింది కృతి శెట్టి. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఇన్ని రోజులు ఇంత అందాన్ని ఎలా మిస్ అయ్యాం అంటూ కామెంట్లు చేస్తున్నారు. శారీ విషయానికి వస్తే.. ఎంబ్రాయిడరీ నెట్టెడ్ లైట్ ఆరెంజ్ కలర్ తో డిజైన్ చేసిన చీరను కట్టుకొని , అందుకు కాంబినేషన్లో స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించింది. ఫ్రంట్ డీప్ వీ నెక్ తో డిజైన్ చేసిన బ్లౌజ్ లో తన ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా జుట్టును వదులుగా వదిలేసి సింపుల్ జువెలరీ తో తన మేకోవర్ ను ఫినిష్ చేసింది. ఇందులో నడుము, ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు, అటు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ కి కుర్రకారు ఫిదా అయిపోతున్నారు. పైగా ఈ ఫోటోలకు దేశి గర్ల్ వైబ్స్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ముఖ్యంగా ఈమె అందాలను చూసి ఏఐ జనరేటర్ లాగా ఉంది అని



కామెంట్లు చేస్తుంటే.. మరికొంతమంది లవ్, ఫైర్, స్మైల్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఇంకొంతమంది నువ్వే నా జాన్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇలా ఎవరికి వారు తమ ప్రేమను ఒలకబోస్తూ కృతి శెట్టి ఫోటోలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కృతి శెట్టి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఈ ముద్దుగుమ్మ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తమిళంలో ఒక సినిమాలో నటిస్తోంది.





# విద్యార్థులకు సమంత విలువైన సలహా!

చదువు పేరుతో పిల్లలపై పాఠశాలలు, కళాశాలల ఒత్తిడి ఎక్కువవుతోందన్నది వాస్తవం. ర్యాంకుల కోసం బట్టీ పట్టించే తీరు మారాలని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా? అవి అక్కడికే పరిమితమవుతున్నాయి. ఇళ్ల వద్ద తల్లిదండ్రులు కూడా ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో? పలు సూచనలు సలహాలు సైతం ప్రభుత్వాలు జారీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నటి సమంత ఈ అంశంపై మాట్లాడింది. జీవితానికి మంచి మార్కులు, గ్రేడులే ముఖ్యం కావని మానవతా విలువలు కూడా అంతే అవసరమన్నారు. చదువుతో పాటు మంచి విలువలు ఉండేలా పిల్లలకు అన్ని రకాల విద్యలు నేర్పించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సమయం దొరకడం లేదని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్థులకు సూచించారు. తాను విద్యార్థిగా ఉండి చాలా కాలమైందని.. కానీ ప్రస్తుతం విద్యార్థుల పడుతోన్న బాధలు, ఇబ్బందుల గురించి పత్రికల్లో , సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు చూస్తుంటే గుండె తరుక్కు పోతుందన్నారు. పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారనిపిస్తుందన్నారు. తాను స్కూల్ చదువుకుంటోన్న రోజుల్లో అలాంటివి ఏవీ లేవనిస్నేహం, దయ, సానుభూతి, ఇతరుల పట్ల గౌరవం వంటి లక్షణాలే తనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. మంచి మనిషిగా ఎలా ఉండాలో పాఠశాల నేర్పిస్తుందన్నారు. అప్పుడు నేర్చుకున్నవే జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలో సహకరిస్తాయంది. జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదరైనా నిలబడే ధైర్యాన్ని కూడా పాఠశాల దశ నుంచే పిల్లలు అలవాటు చేసుకోవాలన్నారు. ఇలాంటి అంశాలతో కూడిన పాఠ్యాంశాలను జోడిస్తే బాగుంటుందన్నారు. 2023 లో దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. మహారాష్ట్రలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయని గుర్తు చేసారు. సమంత సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా ఉంటారన్న సంగతి తెలిసిందే. సొంతంగా చారిటీలను కూడా నిర్వహిస్తున్నారు. అనాధశ్రమాలు, పిల్లలను చదివించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.ప్రస్తుతం సమంత నటిగా సినిమాలు చేయని సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లకు పని చేస్తోంది. కొత్త సినిమాలకు సంబంధించి అప్ డేట్స్ త్వరలో వచ్చే అవకాశం ఉంది.